నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
నల్లగొండ
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

నేడు సాఫ్ట్‌వేర్ రంగంలో ఉద్యోగ మేళా

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

ఇంటర్ విద్యార్థులకు హెచ్సీఎల్. టెక్ బీ, జిల్లా కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లా కేంద్రంలోని కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి జూనియర్ కళాశాలలో జాబ్ మేళా నిర్వహిస్తున్నట్లు డీఐఈఓ దస్రు నాయక్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2024లో ఎంపీసీ, ఎంఇసి పూర్తి చేసుకోబోతున్న, పూర్తి చేసిన ఇంటర్ విద్యార్థులు జాబ్ మేళాకు అర్హులని తెలిపారు. జిల్లాలోని ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలలలో 2023-2024లో ఇంటర్ పూర్తి చేసుకోబోతున్న విద్యార్థులు ఎంపీసీ, ఎంఈసిలో 75 శాతం ఓవరాల్ గాను, 60 శాతం మార్కులు మ్యాతమాటిక్స్‌లో పొందిన అర్హులైన అభ్యర్థులు పదో తరగతి పాస్ సర్టిఫికెట్ జిరాక్స్, ఇంటర్మీడియట్ 2023 పాస్ సర్టిఫికెట్ జిరాక్స్, ఆధార్ కార్డు జిరాక్స్, ఒక ఫోటో, ఆండ్రాయిడ్ మొబైల్‌తో జాబ్ మేళాకు హాజరుకావాలని తెలిపారు. పూర్తి వివరాలకు ఈ హెచ్.సి. ఎల్. ప్రతినిది రమేష్ (8341405102) ను సంప్రదించాలని పేర్కొన్నారు.

ఉచితంగా వ్యక్తిత్వ వికాస శిక్షణాతరగతులు

- ఇంపాక్టు మెడిటేషన్ సర్టిఫైడ్ స్పీకర్‌గా మేదరి దేవేందర్ నియామకం

నవతెలంగాణ -పెద్దవూర

విద్యార్థులు ప్రణాళికా బద్ధంగా చదవాలన్నా,ఉన్నత స్థాయికి ఎదిగేందుకు లక్ష్యాలను నిర్దేశించుకోవాన్నా తగిన శిక్షణ అవసరం. దీనికి గాను ప్రముఖ ఇంపాక్ట్ ఫౌండేషన్ ఫౌండర్ గా గంపా నాగేశ్వర్,ఎగ్సిగ్యూటివ్ డైరెక్టర్ ఆఫ్ ఇంపాక్ట్ నూనె సుదర్శన్ ఆధ్వర్యంలో మండలం లోని పెద్దగూడెం జెడ్ పి హెచ్ ఎస్ ఉన్నత పాఠశాల లో ఇంగ్లిష్ బోధకుడు మేదరి దేవేందర్ ను ఎంపిక చేశారు. సోమవారం మండలం లోని పెద్దగూడెం ఉన్నత పాఠశాల లోనియామక పత్రాన్ని ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ సందర్భంగా దేవేందర్ మాట్లాడుతూ ప్రాథమిక పాఠశాలల్లో, కళాశాలల్లో, గురుకులాలలో ఉచిత వ్యక్తిత్వ వికాస తరగతులు నిర్వహణకు అవగాహన, కౌన్సిలింగ్ నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు. అవసరమైన వారు.970 4126090 నెంబర్‌ను సంప్రదించాలని కోరారు.

మేడారం జాతరకు...
నల్లగొండ బస్సులు

- నల్లగొండ రీజియన్ నుంచి 224 బస్సు లు
- వరంగల్ 130, ఖమ్మం జిల్లాకు 94 బస్సులు
- ప్రతి బస్సుకూ ఇద్దరు డ్రైవర్లు, కండక్టరు చొప్పున నియామకం



ప్రత్యేకం గా సిబ్బందిని నియమించనున్నారు.

నవతెలంగాణ-నల్లగొండటౌన్

వరంగల్ జిల్లాలో ఈనెల 21 నుంచి 24 వరకు జరిగే మేడారం జాతరకు బస్సు సర్వీసులను తిప్పేందుకు నల్లగొండ రిజియన్ ఆర్టీసీ అధికారులు సన్నద్ధమవుతున్నారు. జాతరకు తరలివెళ్లే భక్తుల సౌక ర్యార్థం నల్లగొండ రీజియన్ నుంచి ప్రత్యేక బస్సు సర్వీసులు కేటాయించారు. మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఎక్స్ప్రెస్, పల్లెవెలుగు బస్సుల్లో ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించిన తరువాత ప్రయాణికుల సంఖ్య భారీగా పెరిగింది. మేడారం జాతరకు కూడా రద్దీ అధికంగా ఉంటుందని ఆర్టీసీ అధికారులు అంచనా వేస్తున్నారు.

64 ఎక్స్‌ప్రెస్‌లు,160 పల్లె వెలుగులు..

నల్లగొండ రీజియన్ పరిధిలోని యాదగిరిగుట్ల, నార్కట్‌పల్లి, దేవరకొండ, నల్లగొండ, కోదాడ, సూర్యాపేట, మిర్యాలగూడ ఆర్టీసీ డిపోల నుంచి 64 ఎక్స్‌ప్రెస్‌లు, 160 పల్లె వెలుగు బస్సులను నడ పనున్నారు. ఇందులో వరంగల్ జిల్లాకు 130, ఖమ్మం జిల్లాకు 94 బస్సు సర్వీసులను కేటాయించిన ట్లు ఆర్టీసీ అధికారులు పేర్కొన్నారు. ఈ బస్సు లను ఆయా జిల్లాలకు చెందిన ఆర్టీసీ సిబ్బందే ఆప రేటింగ్ చేయనున్నారు. అయితే, ఉమ్మడి నల్లగొండ జిల్లాలోని ఆయా డిపోల నుంచి కొంత మంది సూపర్వైజర్లు, మెకానికల్లను కూడా వినియోగిం చుకోనున్నారు. ప్రతి బస్సుకు ఇద్దరు డ్రైవర్లు, ఒక కండక్టరు చొప్పున ఈ నెల 16వ తేదీ నుంచి ఆయా జిల్లాలకు బస్సులను తిప్పనున్నారు. ఈ సమయం లో గ్రామాలు, పట్టణాలకు బస్సుల కొరతను అధిక మించేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నారు.

ప్రత్యేక సిబ్బంది నియామకం

వన దేవతల జాతరకు వెళ్లేందుకు భక్తులకు ఎలాం టి ఇబ్బందులు కలుగకుండా ఆర్టీసీ అధికారులు అవసరమైన ఏర్పాట్లు చేస్తున్నారు. ఆర్టీసీకి సంబం ధించిన వివిధ విభాగాల అధికారులను అందు బాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నారు. అదే విధంగా మేడారం జాతరకు కూడా

ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నాం.
శ్రీదేవి, ఆర్టీసీ ఆర్ఎం, నల్లగొండ



మేడారం జాతరకు వెళ్లే వారి కోసం నల్లగొండ రీజియన్ పరిధిలోని ఏడు డిపోల నుంచి 224బస్సులను కేటాయిస్తు న్నాం. ఇందులో వరంగల్ నుంచి 130, ఖమ్మం నుంచి 94 బస్సు సర్వీసులను నడి పించనున్నాం. ఈ బస్సులను ఆయా జిల్లాల వారే ఆపరేటింగ్ చేయనున్నారు. ఉన్న బస్సు లతో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ప్రయాణికు లకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా ప్రత్యేక చర్యలు చేపడతాం. ఆర్టీసీలోని కొంత మంది సూపర్వైజర్లు, మెకానికల్లతో పాటు ప్రతి బస్సుకు ఇద్దరు డ్రైవర్లు, కండక్టరును పంపిస్తున్నాం.



ఎన్నికల్లో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యమైనది

- జిల్లాలో 20 మంది నోడల్ అధికారుల నియామకం
- కలెక్టర్ హరిచందన దాసరి

నవతెలంగాణ-నల్లగొండ కలెక్టరేట్

రానున్న లోక్ సభ సాధారణ ఎన్నికలలో నోడల్ అధికారుల పాత్ర ముఖ్యమని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. నోడల్ అధికారులందరు వారి బాధ్యతలను, వారి పాత్రను తెలుసుకొని ఎన్నికల నిబంధనల ప్రకారం విధులు నిర్వర్తించాలని సూచించారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ని సమావేశ మందిరంలో పార్లమెంట్ ఎన్నికలకు నియమించబడిన నోడల్ అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు సుమారు 20 మంది జిల్లా అధికారులను నోడల్ అధికారులుగా నియమించినట్లు తెలిపారు. సీనియర్ సిటీజన్లు, ట్రాన్స్ జెండర్లు, వికలాంగ ఓటర్ల హోం వోటింగ్ విధానం, ఓటు హక్కు, ఓటు ప్రాధాన్యత పై డిగ్రీ కళాశాలలు, ఉన్నత విద్య సంస్థలలో అవగాహన కార్యక్రమాల నిర్వహన, మాడల్ పోలింగ్ కేంద్రాలను మంచి డిజైన్లతో రూపందించడం,ఎన్నికల ప్రవర్తనా నియమావళి అమలు,సి -విజిల్, ఫిర్యాదుల స్వీకరణ,పోస్టల్ బ్యాలెట్, పోలింగ్ కేంద్రాలలో సౌకర్యాలు తదితర అంశాలపై నియమించబడిన నోడల్ అధికారులు వారి విధులు జాగ్రత్తగా నిర్వహించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, అదనపు ఎస్పి రాములు నాయక్, పరిశ్రమల శాఖ జిల్లా మేనేజర్ కోటేశ్వర రావు, జెడ్పి సిఈఓ ప్రేమ్ కరణ్ రెడ్డి, నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలి
కలెక్టర్ హరిచందన దాసరి

ప్రజావాణి ద్వారా స్వీకరించిన అర్జీలను జాప్యం లేకుండా పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అధికారులను ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని సమావేశ మందిరంలో ప్రజల వద్ద నుండి అర్జిలను స్వీకరించారు. ఈ సందర్భంగా పలువురు అర్జీదారులు సమర్పించిన అర్జీల పై జిల్లా కలెక్టర్ ఆయా శాఖల అధికారులను తన వద్దకు పిలిపించుకొని వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే మరి కొన్ని అర్జీల పరిష్కారానికి పరిశీలించి పరిష్కరించాలని సూచించారు. ఈ ప్రజావాణి కార్యక్రమానికి రెవెన్యూ అదనపు కలెక్టర్ శ్రీనివాస్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

బంజారాల ఐక్యతను చాటుదాం



- 24 సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మిర్యాలగూడ

ఈ నెల 24న నియోజకవర్గంలో అధికారికంగా నిర్వహించే గిరిజనుల ఆరాధ్య దైవం సద్గురు శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్‌లి జయంతి వేడుకలపై సోమవారం స్థానిక ఆర్డీఓ కార్యాలయంలో బంజారా పెద్దలు, ప్రముఖులతో సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యేబత్తుల లక్ష్మారెడ్డి (బిఎల్ఆర్) మాట్లాడుతూ శ్రీ శ్రీ సంత్ సేవా లాల్ మహారాజ్ గిరిజనులకే కాదు ఎంతో మంది హైందవులకు ఆరాధ్య దైవం.. వారి జీవితం ఎంతో మందికి ఆదర్శంఅని అన్నారు. వారి జయంతి వేడుకలు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహించడం ఆనందించదగిన విషయమన్నారు.ఈ వేడుకల్లో గిరిజన సోదరులు అధికసంఖ్యలో పాల్గొని రాజకీయాలను అతీతంగా ఐక్యతను చాటి చెప్పలన్నారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంఘాల నాయకులు , డీసీసీ అధ్యక్షులు కేతావత్ శంకర్ నాయక్, స్కైలాబ్ నాయక్, ఎంపీపీ బాలాజీ నాయక్, హతిరాం నాయక్, రవితేజ, రతన్ సింగ్ నాయక్,చిట్టీబాబు నాయక్, మాలోథ్ దశరథ్ నాయక్, నాగు నాయక్, మాన్య నాయక్,తిరుపతి,సిద్దు నాయక్,అశోక్ నాయక్,శ్రీను నాయక్, లింగ నాయక్,శ్రీహరి,ప్రకాష్, సచిన్,పాండు నాయక్, తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా వీరస్వామి



నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మోటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్‌గా ఎల్.వీరస్వామి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పనిచేస్తున్న శ్రీనివాస్ రెడ్డి రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపేటకు బదిలీపై వెళ్లారు. నారాయణపేట్ జిల్లా ఇన్‌చార్జి ఆర్టీవో గా పనిచేసిన వీరస్వామి బదిలీపై మిర్యాలగూడ కు వచ్చారు.వీరస్వామి స్వగ్రామం ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా కల్వకుర్తి మండలం కుర మెుద్ద గ్రామం కాగా 2012లో ఉద్యోగంలో చేరారు. ఉమ్మడి మహబూబ్ నగర్ తో పాటు రంగారెడ్డి తదితర జిల్లాలలో విధులు నిర్వర్తించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రోడ్డు నిబంధనల కచ్చితంగా పాటించాలన్నారు వాహనాదారులు ఇన్సూరెన్స్, పర్మినెంట్లు తీసుకోవాలని సూచించారు. ఈ సందర్భంగా వీరస్వామికి సిబ్బంది స్వాగతం పలికారు.

ఎండుతున్న పంట పొలాల పరిశీలన

నవతెలంగాణ-మిర్యాలగూడ

మండలంలోని యాదగిరి పల్లి గ్రామంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఎండిపోయిన పంట పొలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు బంటు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ యాసంగిలో డిసెంబర్ జనవరిలో సాగునీరు ఆశాజనకంగా ఉండటంలో బోర్లు బావల కింద రైతులు వరి నాట్లు వేసుకున్నారని తెలిపారు. భూగర్భ జలాలు పూర్తిస్థాయిలో తగ్గటం వల్ల బావుల్లో నీరు చుక్క లేదని బోర్లు అడుగంటకపోయి బోరు పోసే పరిస్థితి లేదని వాపోయారు. ప్రభుత్వం



పునరాలోచిన చేసి ఒక 10 రోజులపాటు నాగార్జునసాగర్ ఎడమ కాలువ ద్వారా తడకమళ్ళ కాల్వ వరకు అన్ని కాలువలకు నీరు విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో నాయకులు గువ్వల వెంకటయ్య, అప్పన బోయిన పురుషోత్తం, ఆకిటి రామస్వామి, గువ్వల అంజయ్య, గువ్వల మట్టయ్య, దుండిగాల వెంకటయ్య, డి వెంకన్న, శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీని రద్దు చేయాలి

- విలీన గ్రామాల అభివృద్ధికి నిధులు కేటాయించాలి
- సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం



నవతెలంగాణ-నల్లగొండటౌన్

హోల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ ని రద్దుచేసి ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీసు ఇవ్వాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు సయ్యద్ హాషం, పట్టణ కార్యదర్శి ఎండి.సలీం కోరారు. సోమవారం జిల్లా కేంద్రంలో సిపిఎం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్, కమిషనర్ లను కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మున్సిపాలిటీ వారు ఇంటి టాక్స్ లు కోసం ఇస్తున్న డిమాండ్ నోటీసులో హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని ఇస్తున్నారని ఈ విధానాన్ని వెంటనే రద్దుచేసి ఇంటి యజమాని పేరు డిమాండ్ నోటీసులో వచ్చే విధంగా ఇవ్వాలని కోరారు. మున్సిపాలిటీలో విలీన గ్రామాలు మరియు శివారు ప్రాంతాలలో పేదలకు ప్రభుత్వం ద్వారా ఇచ్చిన ఇండ్లు మరియు విలీన గ్రామాల్లో గ్రామ కంఠం భూములలో అనేక సంవత్సరాలుగా పేదలు ఇల్లు నిర్మించుకొని నివాసం ఉంటున్నారని అన్నారు. వారికి మున్సిపాలిటీ వారు ఇంటి నెంబర్ కేటాయించి యజమాని పేరు పెట్టకుండా హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ అని డిమాండ్ నోటీస్ ఇస్తున్నారని అన్నారు. దీనిలో ఇంటి యజమాని పేరు లేకపోవడంతో ఇంటి పన్ను ఎవరు కట్టడం లేదు. భూ తగాదాలు జరుగుతున్నాయని అన్నారు. విలీన గ్రామ పంచాయతీ లు, శివారు ప్రాంతాల్లో పేదలకు ప్రభుత్వం ఇల్లు నిర్మించి ఇచ్చినది, అట్టి ఇండ్లకు గత పది సంవత్సరాల టాక్స్ ఒకేసారి వేయడంతో విలీన ప్రాంత ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు . పేదలకు ఇంటి పన్ను డిమాండ్ నోటీసులో హెూల్డర్ ఆఫ్ ద ప్రాపర్టీ ని రద్దుచేసి, విచారణ చేసి ఇంటి యజమాని పేరు వచ్చే విధంగా గత పాత బకాయిలు రద్దుచేసి 2023 -24 సంవత్సరానికి సంబంధించి డిమాండ్ నోటీస్ ఇచ్చి ఇంటి పన్నులు వసూలు చేస్తే అందరూ కట్టడం జరుగుతుందని తెలిపారు. తద్వారా మున్సిపల్‌కు ఆదాయం పెరుగుతుంది. మరియు పేదలకు మేలు జరుగుతుందన్నారు. ప్రభుత్వం ప్రజల సమస్యను అర్థం చేసుకొని హెూల్డర్ ఆఫ్ ది ప్రాపర్టీని రద్దుచేసి ఇంటి యజమాని పేరుతో డిమాండ్ నోటీసు ఇవ్వాలని కోరారు. విలీన పంచాయతీల అభివృద్ధి కోసం ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.ఈ కార్యక్రమంలో ఆ పార్టీ జిల్లా కమిటీ సభ్యులు దండంపల్లి సత్తయ్య, పుచ్చకాయల నర్సిరెడ్డి, పట్టణ కార్యదర్శివర్గ సభ్యులు కుంభం కృష్ణారెడ్డి, అద్దంకి నరసింహ, పట్టణ కమిటీ సభ్యులు దండెంపల్లి సరోజ, పిన్నపురెడ్డి మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఆర్ అండ్ బీ రోడ్లకు మరమ్మతులు



నవతెలంగాణ-పెద్దవూర

మండలంలో పలు ఆర్ అండ్ బి రోడ్లు వర్షాలకు అధ్వానంగా మారడంతో ప్రయాణికులకు ఇక్కట్లు తప్పడం లేదు. చలకుర్తి ఎక్స్ రోడ్డు నుంచి పులిచర్ల 7 కిలోమీటర్ల ఆర్ అండ్ బి రోడ్డు గోతులు మయంగా ఉండడంతో ప్రయాణికులు ఇబ్బందులు పడుతున్నారు.అలాగే పెద్దగూడెం నుంచి కొత్త లూరు వరకు 8 కిలోమీటర్లు ఆర్అఅండ్ బీ రోడ్డు గుంతల మయంగా ఉండడంతో వాహనదారులు ఇబ్బందులు తప్పడం లేదు.నిత్యం ప్రయాణికులకు ఇబందులు తప్పడం లేదు. దీంతో ఆర్ అండ్‌బి జిల్లా అధికారులు స్పందించి వెంటనే మరమ్మతులు చేపట్టాలని కోరడం తో మారమ్మత్తుల పనులు ముమ్మరం చేశారు.ఆరు నెలల క్రితం ఆర్అండ్‌బీ శాఖ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి నివేదికలు రూపొందించి ఉన్నతాధికారులకు ప్రతిపాదనలు పంపించారు. ఇందులో భాగంగా రాష్ట్ర ప్రభుత్వం పక్షం రోజుల క్రితం నిధులను విడుదల చేసింది.దీంతో సోమవారం చలకుర్తి ఎక్స్ రోడ్డు నుంచి పులిచర్ల రోడ్డుకు మారమ్మతులు పూర్తి చేస్తున్నారు.

రోడ్డు నిర్మాణ, డ్రెయినేజీ పనులను పునర్ధించాలని సంతకాల సేకరణ

నవతెలంగాణ-చండూర్

మున్సిపల్ కేంద్రంలో ఆగిపోయిన రోడ్డు నిర్మాణ, ఇరువైపులా డ్రెయినేజీ పనులను వెంటనే పునరుద్ధరించాలని కోరుతూ గాంధీజీ సేవా సమితి ఆధ్వర్యంలో 100 మంది పైగా సంతకాలు సేకరణ చేసి సోమవారం చండూరు మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ ఇన్చార్జి అరుణకు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆ సంస్థ కమిటీ అధ్యక్షులు గండూరి నర్సింహ ముదిరాజ్, ఉపాధ్యక్షులు యం.డి.రఫీ లు మాట్లాడుతూ 2023 ఉప ఎన్నికల సందర్భంగా రోడ్డు నిర్మాణ పనులు చేపట్టి, రోడ్డు విస్తరణ పనులు పూర్తి చేయకుండా రోడ్లు అస్తవ్యస్తంగా ఉన్నాయన్నారు. డ్రైనేజీలో మురుగునీరు పోక ప్రధాన రహదారు పై దుర్వాసన వెదజల్లుతుంది అన్నారు. ఉన్నతాధికారులు స్పందించి వెంటనే రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని, బాటసారులకు, వాహనదారులకు ఇబ్బందులు కలకుండా త్వరితగతిన పనులు చేపట్టాలని వినతి పత్రంలో కోరారు.



పింఛన్లు మంజూరు చేయాలని వనతి



నవతెలంగాణ-మర్రిగూడ

మండలంలో అర్హులైన వారికి పింఛన్లు మంజూరు చేయాలని కోరుతూ సీపీఐ(ఎం) మండల కార్యదర్శి ఏర్పుల యాదయ్య ఆధ్వర్యంలో సోమవారం తహసీల్దార్ బక్క శ్రీనివాసులు కు వినతిపత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఏర్పుల యాదయ్య మాట్లాడుతూ మండలంలో వివిధ గ్రామాల్లో వయోవృద్ధులు,వితంతువులు, వికలాంగులు, గీత, చేనేత కార్మికులు, ఒంటరి మహిళలు అర్హత కలిగిన వారు ఉన్నారని, గత బిఆర్ఎస్ ప్రభుత్వం రెండోసారి అధికారంలోకి వచ్చిన కూడా పింఛన్లు ఇవ్వకుండా కాలయాపన చేసిందని అన్నారు. ప్రభుత్వం తక్షణమే పింఛన్ల మంజూరు కార్యక్రమాన్ని చేపట్టారని కోరారు.ఈ కార్యక్రమంలో శివన్నగూడ మాజీ సర్పంచ్ సబిత యాదగిరి రెడ్డి, ఆ పార్టీ మండల సహాయ కార్యదర్శి నీలకంఠం రాములు,మండల కమిటీ సభ్యులు కొట్టం యాదయ్య,నా రోజు అంజాచారి,నామ సైదులు,తదితరులు పాల్గొన్నారు.

నూతన ఎంపీఓగా రవికుమార్



నవతెలంగాణ-మర్రిగూడ

మర్రిగూడ మండల పంచాయతీ అధికారి(ఎంపిఓ)గా రవికుమార్ సోమవారం బాధ్యతలు స్వీకరించారు.ఈయన మాడుగులపల్లి మండలం నుండి బదిలీపై వచ్చారు.గతంలో ఇక్కడ ఎంపిఓ గా పనిచేసిన ఝాన్సీ నాంపల్లి మండలానికి బదిలీపై వెళ్లారు. ఎంపిఓ గా బాధ్యతలు స్వీకరించిన రవికుమార్ కు పలువురు శుభాకాంక్షలు తెలియజేశారు.

ఆదర్శ పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ మండలంలో ఉన్న ఆదర్శ పాఠశాలలో ఆరో తరగతిలో ప్రవేశాల కు దరఖాస్తు చేసుకోవాలని ఆదర్శ పాఠశాల ప్రిన్సిపాల్ దీన సుజాత ఒక ప్రకటనలో తెలిపారు. ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవడానికి ఈనెల 22వ తేదీ ఆఖరి రోజు అని అందరూ అప్లై చేసుకోవలని పేర్కొన్నారు. న్నారు. ఏడవ తరగతి నుంచి పదవ తరగతి వరకు మిగిలి ఉన్న సీట్లు కోసంకూడా దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్టు తెలిపారు.

చెరువుగట్టులో స్వామివారి అగ్ని గుండాలు

- నిప్పులపై నడిచి మొక్కులు చెల్లించుకున్న భక్తులు
- అగ్నిగుండాల హుండీఆదాయంరూ. .60,580



నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కొలిచిన వారికి కొంగు బంగారంగా విరాజిల్లుతున్న మండలంలోని చెరువుగట్టు శ్రీ పార్వతి జడల రామలింగేశ్వరస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలలో భాగంగా సోమవారం తెల్లవారుజామున అగ్నిగుండాల కార్యక్రమాన్ని ఆలయ అధికారులు ఘనంగా నిర్వహించారు. స్వామిఅమ్మవార్లను పర్వత వాహనం పై ఆశీనులుగా ఉంచి మంగళ వాయిద్యాల మధ్య ఆలయ పురవిధుల గుండా ఊరేగింపుగా తీసుకొచ్చి వీరముష్టి వంశీయులుతో మొదట పూజలు నిర్వహించి అగ్ని గుండాల కార్యక్రమాన్ని ప్రారంభించారు. భక్తులు భారీ సంఖ్యలో హాజరుకావడంతో తొక్కిసలాట జరగకుండా పోలీస్ శాఖ, అగ్నిమాపక శాఖ ఆద్వర్యంలో గట్టి బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడిక్కడ క్యూ లైన్స్ ఏర్పాటు చేసి ఒక్కరితరువాత ఒక్కరు అగ్ని కణికలపై నడిచే విధంగా ఏర్పాట్లు చేశారు. భక్తులు నిప్పు కణికలపై నడిచి తమ భక్తిని చాటుకున్నారు. ప్రతి సంవత్సరం కల్యాణం తరువాత నిర్వహించే అగ్ని గుండాలలో తాము పండించిన పంటను స్వామి వారికి సమర్పించి అగ్ని గుండాలపై నడిస్తే తమకు తమ కుటుంబసభ్యులకు, పంటలకు చీడపీడలు సోకకుండా బాగా పంటలు పండుతాయని మంచిగా వర్షాలు పడీ సుభిక్షంగా ఉంటామని భక్తుల ప్రగాఢ విశ్వాసం. ఈ కార్యక్రమంలో ప్రత్యేక ఆకర్షణగా శివసత్తులు నిలిచారు. రాష్టంలో ఎక్కడ ఉన్నా శివ సత్తులు అగ్నిగుండాల కార్యక్రమానికి రావడం ఆనవాయితీగా వస్తోంది. దాదాపు వేశ సంఖ్యలో వచ్చిన శివసత్తులు అగ్ని గుండాల అనంతరం ఆలయ ప్రాంగణంలో ఆడిపాడి సంబరాలు చేసుకున్నారు. పోలీసులు సైతం నిప్పులు తొక్కడం ప్రత్యేక విశేషం. భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా దేవస్థానం వారు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో నల్లగొండ డీఎస్పీ శివరామిరెడ్డి, సిఐ నాగరాజు , ఎస్సై నర్ర అంతిరెడ్డి, చెరువుగట్టు స్థానికులు శశిధర్ రెడ్డి నేతగాని కృష్ణ రమేష్, రేగట్టి నరసింహారెడ్డి దేవాదాయ అధికారులు పాల్గొన్నారు.

అగ్నిగుండాల హుండీ ఆదాయంరూ. 60,580

శ్రీ పార్వతీజడలరామలింగేశ్వర స్వామి దేవస్థానము, చెర్వుగట్టు నందు సోమవారం తెల్లవారుజామున 4.00 గంటలకు అగ్నిగుండాల కార్యక్రమం నిర్వహించారు.. ఈ అగ్నిగుండాలకు భక్తులు సమర్పించిన కట్నాలను లెక్కించగా రూ.60,580 వచ్చాయి.ఈ కార్యక్రమంలో చీఫ్ ఫెస్టివల్‌ఆఫీసర్ కె. మహేంద్రకుమార్ (సహాయ కమీషనరు, దేవాదాయ ధర్మాదాయ శాఖ, నల్లగొండ), దేవస్థాన కార్యనిర్వ హణాధికారి ఎస్. నవీన్, ఏపిజివిబినార్కట్‌పల్లి బ్రాంచి సిబ్బంది, వివిధ దేవాలయాల డిప్యూటేషన్సిబ్బంది , దేవస్థాన సిబ్బంది పాల్గొన్నారు.

హైకోర్టు పీపీగా కోదాడవాసి పల్లె నాగేశ్వరరావు

నవతెలంగాణ-కోదాడరూరల్



హైకోర్టు పీపీగా కోదాడ వాసి పల్లె నాగేశ్వరరావు నూతనంగా హైదరాబాదులో పదవి బాధ్యతలు స్వీకరించినందుకు పిఎసిఎస్ డైరెక్టర్ ఓరుగంటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించి సోమవారం అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కోదాడ పిఎసిఎస్ వైస్ చైర్మెన్ బుడిగం నరేష్, డైరెక్టర్ ప్రభాకర్ కమతం వెంకటయ్య, సత్యనారాయణ, రవీందర్ రెడ్డి, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు చేరువలో ఎస్‌బీఐ సేవలు

నవతెలంగాణ-పెన్‌పహాడ్



మండల కేంద్రంలోని జెడ్పి ఉన్నత పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం చీదెళ్ల ఎస్‌బీఐ బ్యాంకు మేనేజర్ నవీన్, ఎంఈఓ నకిరేకంటి రవిల ఆధ్వర్యంలో జీరో బ్యాలెన్స్ ఖాతాలను తెరిచారు. ఈ సందర్భంగా ఆ బ్యాంకు మేనేజర్ నవీన్ మాట్లాడుతూ ఖాతా ద్వారా విద్యార్థులకు భవిష్యత్తులో చాలా ఉపయోగకరంగా ఉంటుందన్నారు. స్కాలర్షిప్ ం మూడు కిలోమీటర్ల దూరం నుండి వచ్చే విద్యార్థులకు ఇచ్చే ట్రాన్స్‌పోర్ట్ అలవెన్స్ నేరుగా విద్యార్థుల ఖాతాలోకి పడుతుందన్నారు. ఈ సదవకాశాన్ని ఐదో తరగతి నుండి పదవ తరగతి విద్యార్థులు తప్పకుండా వినియోగించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ హెచ్‌ఎం జమాల్ షరీఫ్, ఎస్బీఐ సిఎస్పీ ఆపరేటర్ పేరూరి వెంకటేష్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పకడ్బందీగా ఇంటర్మీడియెట్ పరీక్షలు

- అన్ని కేంద్రాల్లోనూ మౌలిక వసతులు కల్పించాలి కలెక్టర్ వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ఇంటర్మీడియెట్ పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని కలెక్టర్ వెంకట్రావ్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇంటర్మీడియెట్ పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్‌లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ వెంకటరెడ్డితో కలసి మాట్లాడుతూ ఈ నెల 28 నుండి నుండి మార్చి నెల 19 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో 77 కాలేజీల్లో ఉన్న 16602 మంది విద్యార్థులు ఏర్పాటు చేసిన 32 పరీక్షా కేంద్రాల్లో విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నారని తెలిపారు. అదేవిదంగా పరీక్ష కేంద్రాలను 9 జోన్లుగా విభజిస్తూ, ఇద్దరు ఫ్లయింగ్ స్క్వాడ్స్,3 టీంలు సిట్టింగ్ స్క్వాడ్స్,850 మంది ఇన్విజిలేటర్ లను నియమించడం జరిగిందని ప్రతి రోజు 9.00 నుండి మధ్యాహ్నం 12 వరకు పరీక్షలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, తాగునీరు, పారిశుద్యం, మెడికల్ శిబిరాలు, ఆర్‌టీసీ బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలు నిర్వహించే రోజుల్లో 144 సెక్షన్ అమలు తప్పక ఉండాలని , కేంద్రాల దగ్గరలో ఉన్న జిరాక్స్ కేంద్రాలను మూసివేయాలని సూచించారు. ఏ ఒక్క కేంద్రంలో సెల్ ఫోన్ అనుమతించవద్దని అలాగే పరీక్షలు సమీపిస్తున్న తరుణంలో విద్యార్థులకు ప్రత్యేక తరగతులను ప్రణాళిక బద్దంగా నిర్వహించాలని, విద్యలో వెనకబడిన విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, విద్యార్థులకు మానసిక వికాస తరగతులను నిర్వహించి వారిలో పరీక్షల పట్ల ఉన్న భయాందోళన తొలగించాలని అన్నారు. ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు,ఇంటర్మీడియెట్ డిఈసి సభ్యులు జి. లక్ష్మయ్య, కె. శ్రీధర్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ఉత్తమ ఫలితాల సాధనకు కృషి చేయాలి

పదో తరగతి లో ఉత్తమ ఫలితాల సాధనకు ఉపాధ్యాయులు కృషి చేయాలని కలెక్టర్ వెంకట్రావ్ విద్యా శాఖ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో 10వ తరగతి పరీక్షల నిర్వహణపై కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ. వెంకటరెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్చి నెల 18 నుండి ఏప్రిల్ నెల 2 వరకు జరిగే పరీక్షలు పకడ్బందీగా చేపట్టాలని సూచించారు. జిల్లాలో మొత్తం 67 కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. జిల్లాలో 345 ఉన్నత పాఠశాలలో ఉన్న రెగ్యులర్ విద్యార్థులు 11946 మంది అలాగే ప్రైవేట్ విద్యార్థులు 187 మంది మొత్తం 12133 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరు కానున్నట్లు తెలిపారు. జిల్లాలో 25 జోన్లు గా విభజిస్తూ నలుగురు ఫ్లయింగ్ స్క్వాడ్స్ ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. అన్ని పరీక్షా కేంద్రాల్లో నిరంతర విద్యుత్, త్రాగునీరు, పారిశుద్యం, మెడికల్ శిబిరాలు, ఆర్.టి.సి. బస్ సౌకర్యాలు కల్పించాలని అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. పరీక్షలను సజావుగా నిర్వహించి ఉత్తమ ఫలితాలు సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని సూచించారు.ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, డిఆర్డీఓ మధుసూదన్ రాజు,విద్య శాఖ పర్యవేక్షకులు శీనయ్య సిబ్బంది పాల్గొన్నారు.

ఢిల్లీలో రైతులపై జరిగిన దాడికి మోడీ ప్రభుత్వం బాధ్యత వహించాలి

- కాంగ్రెస్ ఎన్నికల ముందు ప్రజలకు ఇచ్చిన అన్ని హామీలు వెంటనే నెరవేర్చాలి
- ప్రాజెక్టుల నిర్మాణంలో జరిగిన అవినీతి, అక్రమాలపై సమగ్ర విచారణ చేపట్టాలి
- సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జూలకంటి రంగారెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



కనీస మద్దతు ధర చట్టం కోసం దేశ రాజధాని ఢిల్లీలో రైతులు చేస్తున్నఆందోళన పై కేంద్ర ప్రభుత్వం దారుణంగా అణిచివేయడం తగదని సీపీఐ(ఎం) రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు, మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని స్థానిక మల్లు వెంకట నరసింహారెడ్డి భవన్ లో జరిగిన జిల్లా కార్యదర్శి వర్గం సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం కార్మిక, కర్షకుల పొట్ట కొట్టివిధానాలకు పాల్పడుతుందన్నారు. కేంద్రంలో అధికారంలో ఉన్నబిజెపి ప్రభుత్వం మత విద్వేషాలను రెచ్చగొడుతూ ప్రజలను విభజించి పాలిస్తుందని విమర్శించారు. మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక, కర్షక, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జరిగే పోరాటాల్లో ప్రజలు పెద్ద ఎత్తున పోరాటాలు పాల్గొనాలని పిలుపునిచ్చారు. మోడీ అనుసరిస్తున్న విధానాల మూలంగా దేశంలో తీవ్రమైన ఆర్థిక అసమానతలు పెరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. దేశ సంపదను కొల్లగొడుతూ బడా కార్పొరేట్ శక్తులకు అప్పనంగా అక్రమంగా ప్రజల సంపదను కట్టబెడుతున్నారని ఆరోపించారు.ప్రజా వ్యతిరేక విధానాలు, భూస్వామ్య విధానాలు,దొరల పాలనకు పాల్పడినందున తెలంగాణ రాష్ట్ర ప్రజలు బిఆర్ఎస్ పార్టీకి బుద్ధి చెప్పారని అన్నారు. అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలన్నింటిని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. 6 గ్యారంటీ పథకాలను అమలు చేస్తానని చెప్పిన కాంగ్రెస్ ప్రభుత్వం మూడు మాసాల కాలంలో మూడు పథకాలు మాత్రమే అమలు చేసిందన్నారు. మిగతా హామీలన్నింటికీ వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న ప్రాజెక్టులను వెంటనే పూర్తి చేయాలని కోరారు.రుణమాఫీ వెంటనే అమలుచేసి రైతాంగాన్ని ఆదుకోవాలని పేర్కొన్నారు. రేషన్ షాపుల ద్వారా 16 రకాల నిత్యవసర వస్తువులను పంపిణీ చేసే విధంగాచర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. బిఆర్ఎస్ పార్టీ హయాంలో జరిగిన ప్రాజెక్టుల నిర్మాణం పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి అక్రమాలకు పాల్పడిన వారిపై సిట్టింగ్ జడ్జితో విచారణ చేపట్టి బాధ్యులపై చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు. ఆ పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పారేపల్లి శేఖర్ రావు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యదర్శి మల్లు నాగార్జున రెడ్డి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు నెమ్మాది వెంకటేశ్వర్లు, కొలిశెట్టి యాదగిరిరావు, మట్టిపల్లి సైదులు, మేదరమెట్ల వెంకటేశ్వరరావు, కోట గోపి, చెరుకు ఏక లక్ష్మి పాల్గొన్నారు.

గురుకుల హాస్టల్ విద్యార్థినుల మరణాలపై సిట్టింగ్ జడ్జితో న్యాయ విచారణ జరిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



20రోజుల్లోనే భువనగిరి యాదాద్రి, సూర్యాపేట జిల్లాలో వరసగా నలుగురు విద్యార్థులు మరణించటం చాలా బాధాకరమని, విద్యార్థినుల మరణాలపై రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క స్పందించకపోవడం విచారకరమని,విద్యార్థిని మరణాల పై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని ప్రముఖ న్యాయవాది, మాలమహానాడు తెలంగాణ రాష్ట్రకమిటీ అధ్యక్షులు తళ్ళమల్ల హసేన్, కెవిపిఎస్ సూర్యాపేట ప్రధాన కార్యదర్శి కోట గోపి, ఎంఆర్‌పీఎస్ రాష్ట్ర నాయకులు బోడ శ్రీరాములు డిమాండ్ చేశారు. గురుకుల పాఠశాల విద్యార్థినుల మరణాలపై సమగ్ర విచారణ జరిపి, వారి కుటుంబాలను ఆదుకోవాలని కోరుతూ సామాజిక ప్రజాసంఘాల ఆధ్వర్యంలో సోమవారం జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మరణించిన విద్యార్థుల కుటుంబాలకు కోటి రూపాయల ఎక్స్‌గ్రేషియా ఇవ్వాలని,ఆయా కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రతి హాస్టల్ లో విద్యార్థులకు సైక్రాటిస్ట్ డాక్టర్‌తో కౌన్సిలింగ్ నిర్వహించాలని, కలెక్టర్ హాస్టల్స్ సందర్శించి సమస్యలు తెలుసు కోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో మాలమహానాడు సూర్యాపేట జిల్లా అధ్యక్షులు బోయిల అఖిల్,లంబాడి హక్కుల జిల్లా అధ్యక్షులు నాగేందర్ నాయక్, ఎం ఆర్ పి ఎస్ ఉద్యోగుల సంఘము నాయకులు వల్లపట్ల దయానంద్,మాల న్యాయవాదుల సంఘము జిల్లా అధ్యక్షులు ఏడిండ్ల అశోక్ బీఎస్పీ పార్టీ నాయకులు మామిడి స్టాలిన్,వెంపటి నాగమణి సమతా సైనిక్ దళ్ జిల్లా అధ్యక్షులు అనుములపురి రామకృష్ణ, మల్లేష్,ఎడ్ల కళ్యాణ్,కెవిపిఎస్ జిల్లా నాయకులు వెంకన్న పాల్గొన్నారు.

ఆత్మహత్యలు వద్దు పోరాటాలే ముద్దు

- ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ
- రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ

నవతెలంగాణ-సూర్యాపేట



గురుకులాల్లో విద్యార్థులు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమైన విషయమని, ఏదైనా సమస్య ఉంటే పోరాడి సాధించుకోవాలని, విద్యార్థులు బలమైన మానసిక ధోరణితో ఉండాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ధనియాకుల శ్రీకాంత్ వర్మ అన్నారు. గురుకులాల్లో మరణించిన వైష్ణవి, అస్మిత లకు సంతాప సూచకంగా సోమవారం రాత్రి స్థానిక 60 ఫీట్ల రోడ్డులో కొవ్వొత్తుల ర్యాలీ తీసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యాసంస్థల్లో కౌన్సిలింగ్ సెంటర్లు ఏర్పాటు చేసి, సమస్య వచ్చినప్పుడు దాన్ని ఎదుర్కొనేలా సైకాలజిస్టులతో వారికి శిక్షణ ఇవ్వాలన్నారు. అధికారుల పర్యవేక్షణ నిరంతరం కొనసాగాలన్నారు, అధికారుల పర్యవేక్షణ లోపం స్పష్టంగా కనిపిస్తుందన్నారు. విద్యార్థుల మృతిపై అనేక అనుమానాలు తల్లిదండ్రులు వ్యక్తం చేస్తున్నారని వారి ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలన్నారు. తక్షణ సహాయంగా కుటుంబంలో ఒకరికి ఉద్యోగం 50 లక్షల ఎక్స్గ్రేషియా ,ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఒకే స్కూల్ కి సంబంధించిన ఇద్దరు విద్యార్థినిలు ఆత్మహత్య చేసుకోవడంతో మిగతా విద్యార్థులు భయాందోళన గురవుతున్నారని, పరీక్షలు దగ్గరలో ఉన్నాయని, వారికి మానసిక ధైర్యాన్ని ఇచ్చి వారి భవిష్యత్తుగా ఆటంకం కలగకుండా చొరవ చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా గర్ల్స్ కన్వీనర్ నందిని, జయంతి, అఖిల, జై నరసింహారావు, యాతాకుల ప్రవీణ్, అక్కినపల్లి వినయ్, గోపి, అంజలి, శిరీష, భాగ్య నిరోష, నవ్య, ప్రియాంక, మహేశ్వరి తదితరులు పాల్గొన్నారు.

కార్మికులకు కనీస వేతనం అమలు చేయాలి

- సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు

నవతెలంగాణ-కోదాడరూరల్



వివిధ రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనం రూ.26 వేల ఇవ్వాలని సీఐటీయూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలో ఆ సంఘం కార్యాలయంలో సామిల్ వర్కర్స్ యూనియన్(సిఐటియు అనుబంధం) సమావేశం నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత 30 సంవత్సరాలుగా పట్టణంలో వివిధ సామిల్ లో పనిచేస్తున్న సా మిల్లు కార్మికులకులు అతి తక్కువ వేతనంతో పనిచేస్తున్నారని అన్నారు .దేశంలో రాష్ట్రంలో రోజురోజుకు నిత్యవసర వస్తువుల ధరలు కూరగాయలు ధరలు పెరుగుతున్న కానీ వారికి కనీస వేతనం పెరగడం లేదన్నారు.వారితో పాటు వివిధ కార్మిక రంగాలలో పనిచేస్తున్న కార్మికులకు నెలకు కనీస వేతనం 26 వేల రూపాయలు ఇవ్వాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. అనంతరం నూతన కమిటీ ఎన్నిక చేశారు. నూతన అధ్యక్షులుగా నాగేల్ల రాములు, కార్యదర్శిగా వాంకుడోత్ శీను ,ఉపాధ్యక్షులుగా కొరివి పిచ్చయ్య, సహాయ కార్యదర్శిగా పంది రాంబ్రహ్మం, కోశాధికారిగా బానోత్ బాబు, తో పాటు పదిమంది కమిటీ సభ్యులతో కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో గంటెల శ్రీను, పిడతల కొండయ్య, ఎస్ రమేష్ ,జి వెంకటేష్, రాంకోటి చంద్రశేఖర్ , వెంకన్న, పాల్గొన్నారు.

సైబర్ నేరాలు, షీ టీమ్స్ పై అవగాహన

నవతెలంగాణ-అర్వపల్లి

మండల కేంద్రంలోని స్థానిక కస్తూరిబా పాఠశాలలోని విద్యార్థులకు సోమవారం సైబర్ నేరాలు ,షీ టీమ్స్ పై పోలీస్ కళాబృందం ద్వారా అవగాహన కల్పించారు. ఎస్సై మహేంద్రానాథ్ మాట్లాడుతూ మహిళల భద్రత రక్షణ,100 డైల్ గురించి, సోషల్ మీడియా, ఓటిపి ఫ్రాడ్స్, సైబర్ నేరాల గురించి, టోల్ ఫ్రీ నెంబర్ 1930, సెల్‌ఫోన్ వలన కలిగే అనర్థాల, విద్యార్థులు చెడు వ్యసనాల బారిన పడకుండా తీసుకోవలసిన జాగ్రత్తల వివరించారు. ఈ కార్యక్రమంలో, కస్తూర్బా గాంధీ పాఠశాల ప్రిన్సిపల్ శిరిన్ షీ టీం కానిస్టేబుల్ శివరామ్ , సిబ్బంది సతీష్, పోలీస్ కళాబృందం ఇన్‌చార్జ్ యల్లయ్య, గోపయ్య, చారి, నాగార్జున విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రజా దర్బార్‌కు పోటెత్తుతున్న ప్రజలు

- స్వయంగా వినతులు స్వీకరిస్తున్న మాజీమంత్రి ఆర్డీఆర్
- స్పాట్ లో సమస్య పరిష్కారం
- జనం కోసం ప్రత్యేక ఏర్పాట్లు
- ఇప్పటికే రెండు వేలు దాటిన దరఖాస్తులు
- అత్యధికంగా కబ్జా లు భూ సమస్యలపై వినతులు
- 80 శాతం వరకు సమస్యలు పరిష్కారం
- ఇది నిరంతర ప్రక్రియ.... దామోదర్ రెడ్డి

నవతెలంగాణ-సూర్యాపేట



తమ పార్టీ అధికారంలోకి వస్తే ప్రతి రోజూ ప్రజా దర్బార్ ఏర్పాటు చేసి ప్రజల కష్టాలు తీర్చుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటను స్ఫూర్తిగా తీసుకున్న మాజీమంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి తన రెడ్ హౌజ్ లో నాటి నుంచి నేటి వరకూ కూడా ప్రజా దర్బార్‌ని ఏర్పాటు చేసి దరఖాస్తులను స్వీకరిస్తున్నారు.దీంతో ప్రతిరోజూ ప్రజల నుండి దరఖాస్తుల వెల్లువ కొనసాగుతోంది.సామాన్యులకు అండగా ప్రజల నుంచి ఆయన నేరుగా సమస్యలు తెలుసుకుంటున్నారు.వచ్చిన ఫిర్యాదులను పరిష్కారం కోసం రెడ్ హౌజ్ లో ప్రత్యేక టీం ఏర్పాటు చేశారు. సమస్యల ను పరిశీలించి ఏ స్థాయిలో పరిష్కారం అవుతాయో గుర్తించి సంబంధిత అధికారులకు వాటిని పరిష్కరించాలని బాధితుల ఎదుటే ఫోన్ చేసి మాట్లాడుతున్నారు.దీంతో వివిధ రకాల సమస్యలతో ప్రజా దర్బార్? కి వచ్చే సామాన్యుల తాకిడి ఎక్కువైంది. కేవలం సూర్యాపేటే కాకుండా దాని చుట్టు పక్కల ప్రాంతాల నలుమూలల నుంచి ప్రజలు చేరుకుంటున్నారు. తమ సమస్యలను వినతి పత్రాల రూపంలో దామోదర్ రెడ్డి కి సమర్పించుకుంటున్నారు. ప్రజా దర్బార్ కు వస్తున్న విన్నపాలలో ఎక్కువగా బీఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండగా, ఆ పార్టీ నేతలు, ప్రజాప్రతినిధులు సాగించిన దౌర్జన్యాలు, భూకబ్జాలపై ఎక్కువగా ఫిర్యాదులు ఉండడం గమనార్హం. ప్రభుత్వం గతంలో ఇచ్చిన భూములు ప్రభుత్వం లాక్కుందని కొందరు ఫిర్యాదు చేశారు.డబుల్‌బెడ్రూం ఇళ్ల మంజూరులో అవకతవకలు జరిగాయని, అనర్హులకు కేటాయించారని ఫిర్యాదు చేశారు.అదేవిధంగా దళిత, బిసి,మైనార్టీ బంద్ లపై విచారణ జరిపించాలని ఇంకొందరు అర్జీలు పెట్టారు. ధరణి పోర్టల్‌తో తమ భూములు తమకు దక్కకుండా పోయాయని, తమ పేరిట ఉన్న భూములను వేరేవారి పేరిట ఎక్కించారని, కబ్జాలో ఉన్నా.. ధరణిలో తమ పేరు రావడం లేదని, గతంలో అమ్మినవారి పేర్లు ధరణిలో వస్తున్నాయని బాధితులు ఆయన కు విన్నవిస్తున్నారు.అదేవిధంగా రేషన్ కార్డులు, పింఛన్ల మంజూరు,డబల్ బెడ్ రూమ్ ఇల్లు కేటాయించాలని, వివిధ శాఖల అధికారులపై కంప్లైంట్స్ తో బాధితులు వస్తున్నట్లు తెలుస్తోంది. బాధితుల సమస్య పరిష్కారం కోసం స్పాట్ లోనే ఆర్డిఆర్ సంబంధిత శాఖ అధికారులకు ఫోన్ చేసి సమస్యలను పరిష్కరిస్తున్నారు.

క్యూ కడుతున్న ప్రజలు

పలు సమస్యల పరిష్కారం కోసం ప్రజలు ఉదయం నుంచే రెడ్ హౌజ్ కు క్యూ కడుతున్నారు.దాదాపుగా 70 రోజులకు పైగా నిరంతరంగా కొనసాగుతున్న ప్రజా దర్బార్ లో దామోదర్ రెడ్డి డే, నైట్ ఇక్కడే గడుపుతూ ఎక్కువ సమయం ప్రజల కోసం కేటాయిస్తున్నారు. వినతిపత్రాలను స్వీకరించి ఆయా సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేస్తున్నారు. ఇప్పటి వరకు దాదాపుగా రెండు వేల కు పైగా వివిధ రకాల సమస్యల పట్ల దరఖాస్తులు వచ్చాయి.కాగా వాటిల్లో ఇప్పటి వరకు 80 శాతం కు పైగా అర్జీలను పరిష్కరించినట్లు తెలుస్తోంది.

ఇది నిరంతర ప్రక్రియ.... దామోదర్ రెడ్డి.

రాష్ట్ర కాంగ్రెస్ సర్కారు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ప్రజా దర్బార్ కార్యక్రమాన్ని జిల్లా కేంద్రంలో మాత్రం నిరంతరంగా కొనసాగిస్తామని చెప్పారు.ప్రజలు వివిధ రకాల ఇబ్బందులు, సమస్యలతో భారీగా ప్రజాదర్బార్‌కు వస్తున్నారని తెలిపారు. అర్జీ పెట్టుకునేందుకు అవసరమైన తెల్ల కాగితాలు, పెన్నులు, కూర్చునేందుకు కుర్చీలు, తాగేందుకు నీళ్ల, వికలాంగులు, వృద్ధుల ప్రత్యేక ఏర్పాట్లు చేయడం జరిగిందని పేర్కొన్నారు.ప్రజల సమస్యల పరిష్కారం కోసం ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని ఆయన స్పష్టం చేశారు.

ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్

నవతెలంగాణ-చిలుకూరు

పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు ఇంటర్నల్ మార్కులు చాలా అవసరమని జెడ్పిహెచ్ఎస్ పాఠశాల ఏ కరుణాకర్ రెడ్డి అన్నారు. సోమవారం మండలంలోని గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాలలో ఇంటర్నల్ మార్కుల వెరిఫికేషన్ జరిగిన అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ రానున్న పదవ తరగతి సప్లమెంటరీ పరీక్షల దృష్టి ఇంటర్నల్ న్యూడిల్ వెరిఫికేషన్ చేసినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్లోబస్ ఇంటర్నేషనల్ పాఠశాల ఎం.ఉపేందర్ ఉపాధ్యాయులు జి.ఆదినారాయణ పి.ఉపేందర్ కే వెంకన్న పాల్గొన్నారు

స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలంలోని తిమ్మాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం స్వపరిపాలనా దినోత్సవం నిర్వహించారు ఈ సందర్భంగా. విద్యార్థులు అధికారులుగా ఉపాధ్యాయులుగా,ప్రజాప్రతినిధులుగా వ్యహరించారు. ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వి.రవీందర్ రెడ్డి ఉపాధ్యాయులు బి.శ్రీనివాస్, వి.సైదులు, సియచ్. నాగరాజు, యస్. విజిత వి.అనిత ,యస్. శేఖర్ విద్యార్థులు పాల్గొన్నారు

డ్రామా పోటీల్లో కస్తూరిబా బాలికల విద్యాలయంకు ప్రథమ స్థానం

నవతెలంగాణ-తిరుమలగిరి



ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ తెలంగాణ (ఈ ఎల్ టి ఏ) వారు నిర్వహించిన జిల్లాస్థాయి డ్రామా పోటీలలో తిరుమలగిరి మండల కేంద్రానికి చెందిన కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం విద్యార్థినిలు ఉమ్మడి జిల్లా స్థాయి (నల్గొండ, యాదాద్రి, సూర్యాపేట) లలో ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎన్నిక అయ్యారని, 26-2-24 సోమవారం రోజున జరిగే రాష్ట్రస్థాయి ఈఎల్టిఏ డ్రామా పోటీలలో పాల్గొననున్నారని పాఠశాల ప్రత్యేక అధికారిని రాపోలు సుస్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యార్థినులు అనూష, మనీషా, శృతి, శివాని, భవ్యశ్రీ మరియు గైడ్ టీచర్ కవిత తదితరులు పాల్గొన్నారు.

27న మాదిగ , ఉపకులాల జిల్లా సదస్సు

నవతెలంగాణ-చివ్వేంల

ఈ నెల 27న మాదిగ, మాదిగ ఉపకులాల సదస్సును జిల్లా కేంద్రంలో పద్మశాలి భవనం పిఎస్ఆర్ సెంటర్‌లో ఎమ్మార్పీఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మేడి పాపయ్య మాదిగ ఆదేశాల మేరకు సోమవారంమండల కేంద్రంలో చివ్వేంల మండల అధ్యక్షులు ఏర్పుల నాగరాజు ఆధ్వర్యంలోకరపత్ర ఆవిష్కరణ చేయడం జరిగింది. నియోజకవర్గ ఇన్చార్జి పల్లెటి లక్ష్మణ్ మాదిగ మాట్లాడుతూ జరగబోయే జిల్లా సదస్సుకు మేడి పాపన్న ముఖ్య అతిథులుగా పాల్గొంటున్నారని పేర్కొన్నారు. మాదిగ మాదిగ ఉప కులాలు ఎమ్మార్పీఎస్ కార్యకర్తలు గ్రామ మండల నియోజకవర్గ కమిటీలు విద్యార్థులు మాదిగ ఉద్యోగస్తులు మహిళలు యువసేన కార్యకర్తలు అనుబంధ సంఘాలు అందరూ పాల్గొని విజ యవ ంతం చే యవ లసి ందిగా పిలుపునివ్వడం జరిగింది ఈ కార్యక్రమంలో సంపంగి సతీష్, మహేందర్ ,రాము, బుర్రి వరుణ్, బచ్చలి లచ్చయ్య ,వల్దాస్ వెంకన్న, అయోధ్య, చిన్న లచ్చయ్య, కత్తుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలు

నవతెలంగాణ-నాగారం



రోడ్డు ప్రమాదంలో వ్యక్తికి తీవ్ర గాయాలైన సంఘటన మండల పరిధిలోని ఫణిగిరి స్టేజి సమీపంలో సూర్యాపేట జనగాం ప్రధాన రహదారిపై సోమవారం మధ్యాహ్నం చోటు చేసుకుంది. పోలీసుల వివరాలు ప్రకారం ...తిరుమలగిరి గ్రామానికి చెందిన చిర్రబోయిన నరేష్ తన సొంత పని నిమిత్తం నాగారం మండల కేంద్రానికి వచ్చి తిరిగి బైకుపై తిరుమలగిరి కి వెళ్తుండగా ఫణిగిరి స్టేజి సమీపంలో ట్రాలీ ఆటో ను వెనకనుండి బలంగా ఢీకొట్టడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. సమాచారం తెలుసుకున్న పోలీసులు ఘటన స్థలానికి చేరుకొని క్షతగాత్రుని చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన చికిత్స కోసం కుటుంబ సభ్యులు హైదరాబాద్కు తరలించినట్లు ఎస్సై వెంకట్ రెడ్డి తెలిపారు.

బైక్ పై నుండి పడి యువకుడు మృతి

నవతెలంగాణ-నూతనకల్

బైక్ పై నుండి పడి యువకుడు మృతి చెందిన సంఘటన మండల కేంద్రంలో సోమవారం చోటుచేసుకుంది. స్థానికులు పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని చిల్పకుంట్ల గ్రామానికి చెందిన బిక్కి పృధ్వి మండల కేంద్రంలోని సూర్య పేట దంతాలపల్లి ప్రధాన రహదారిపై ప్రయాణిస్తుండగా ప్రమాదవశాత్తు బైక్ విద్యుత్ స్తంభానికి ఢీకొట్టడంతో పృధ్వి బైక్ పై నుండి కింద పడటంతో స్పృహ కోల్పోయాడు చికిత్స నిమిత్తం సూర్యాపేట ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు తెలిపారు.మృతుని తండ్రి రమేష్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై జూకూరు సైదులు తెలిపారు.

విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం తనిఖీ

నవతెలంగాణ-కోదాడరూరల్

పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నత పాఠశాలను విద్యాశాఖ కార్యదర్శి బుర్ర వెంకటేశం సోమవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ప్రభుత్వ పాఠశాలలలో కూడా ఉత్తమ ఫలితాలకు ఉపాధ్యాయులు కృషి చేయాలని అన్నారు. పాఠశాల నిర్వహణ విధానాన్ని మెరుగుపరుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు ఆర్జెడి విజయలక్ష్మి, సూర్యాపేట డిఇఓ అశోక్, నల్గొండ డీఈవో బిక్షపతి, ఎస్ఓ శ్రావణ్ కుమార్, ఎంఈఓ సలీం షరీఫ్ పాల్గొన్నారు.

కిరణ్ కుమార్ రెడ్డి రూ.లక్ష విరాళం

నవతెలంగాణ-అర్వపల్లి

మండలం కేంద్రంలోనిశ్రీ యోగానంద లక్ష్మీనరసింహస్వామి ఆలయానికి టీపీసీసీ ఉపాధ్యక్షులు చామల కిరణ్ కుమార్ రెడ్డి లక్షవిరాళం ప్రకటించారు. సోమవారం ఆయన స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలునిర్వహించారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యులు ఆయన్ను సన్మానించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు ధరూరి యోగానందాచార్యులు , తుంగతుర్తి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, దేవస్థానం చైర్మన్ అని రెడ్డి రాజేందర్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు నరసింగ శ్రీనివాస్ గౌడ్, మోరపాక సత్యం, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు చెడ మహేందర్,మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు శీగ నసీర్ గౌడ్, దేవస్థానం డైరెక్టర్ కనుకు రేణుక పాల్గొన్నారు.

తుంగతుర్తి తహసీల్దార్‌గా రమణారెడ్డి

నవతెలంగాణ-తుంగతుర్తి

తుంగతుర్తి తహల్దార్‌గా చామల రమణారెడ్డి సోమవారం పదవి బాధ్యతలు చేపట్టారు. ఆయన గతంలో తిరుమలగిరి తహసీల్దారుగా పనిచేశారు. ఇక్కడ పనిచేసిన యాదగిరి రెడ్డి మేడ్చల్ జిల్లాకు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా నూతన తహసీల్దార్‌కు కార్యాలయ సిబ్బంది పలువురు శుభాకాంక్షలు తెలిపి స్వాగతం పలికారు.

సుధీర్‌రెడ్డికి సన్మానం

నవతెలంగాణ-తిరుమలగిరి

తెలంగాణ రాష్ట్ర ఫైనాన్స్ కమిషన్ సభ్యులుగా ఎంపికైన సంకెపల్లి సుధీర్ రెడ్డి ని హైదరాబాదులోని ఆయన నివాసం లో తుంగతుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ మీడియా ఇన్చార్జి కందుకూరి లక్ష్మయ్య మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేయాలని కోరారు. సుధీర్ రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గం అభివృద్ధి కి తనవంతు సహాయ సహకారాలు అందిస్తానన్నారు.

ఎంపీడీఓను కలిసిన బీఆర్‌ఎస్ నాయకులు

నవతెలంగాణ-చివ్వేంల

నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఎంపీడీఓ సంతోష్ కుమార్‌ను సోమవారం బీఆర్ఎస్ నాయకులు మాజీ సర్పంచుల ఫోరం మండల అధ్యక్షులు జూలకంటి సుధాకర్ రెడ్డి ఆధ్వర్యంలో మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్ప గుచ్ఛం అందజేసి శాలువాతో సన్మానించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే రోజుల్లో నీటి ఎద్దడిని ఎదుర్కోవడానికి ప్రత్యేక దృష్టి పెట్టాలని, ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలు అర్హులకు అందేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ భద్రు నాయక్ పాల్గొన్నారు.

మున్సిపల్ వైస్ చైర్మెన్ ఎన్నికకు నోటిఫికేషన్ జారీ

నవతెలంగాణ-హుజూర్‌నగర్

హుజూర్‌గర్ మున్సిపాలిటీ వైస్‌చైర్మెన్ ఎన్నిక కు సోమవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పార్థసారథి నోటిఫికేషన్ జారీ చేశారు.ఈనెల 28వ తేదీన ఎన్నిక జరుగుతుందని మున్సిపల్ కమిషనర్ శ్రీనివాసరెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

కార్యకర్తలకు అండగా బీఆర్‌ఎస్

నవతెలంగాణ-అర్వపల్లి

బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడూ అండగా ఉంటుందని ఎంపీపీ మన్నే రేణుక లక్ష్మీ నర్సయ్య యాదవ్ అన్నారు. మండలంలోని కుంచమర్తి గ్రామానికి చెందిన మహంకాలి వెంకన్న కొన్ని రోజుల క్రితం రోడ్ ప్రమాదం లో మృతి చెందడంతో వారి కుటుంబానికి ఆ పార్టీ ఇన్సూరెన్స్ రూ.2 లక్షల రూపాయల చెక్కును వారి కుటుంబీకులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో అలుగుబెల్లి భాస్కర్‌రెడ్డి డాక్టర్. ప్రశాంత్.వినయ్. తదితరులు పాల్గొన్నారు.


భూమి ఆక్రమణల నుండి కాపాడాలని వినతి



నవతెలంగాణ-చౌటుప్పల్

చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రంలోని 113,114 సర్వేనెంబర్లలోని ప్రభుత్వ భూమి అన్యాక్రాంతం అవుతుందని, అట్టి భూమిని కాపాడాలని కోరుతూ సోమవారం జిల్లా కలెక్టర్‌కు తొర్పునూరి రవిగౌడ్ వినతిపత్రం అందజేశారు. మున్సిపాలిటీ లోని 113,114 సర్వేనెంబర్లలోని భూమిని అన్యాక్రాంతం కాకుండా చూడాలని ఆర్డీఓకు వినతిపత్రం ఇచ్చినట్టు తెలిపారు. అట్టి భూమిని ఆర్డీఓ సమక్షంలో సర్వేచేయగా 113 సర్వేనెంబర్‌లో 36 గుంటల భూమిని వెలికితీసి హద్దులు నాటినట్టు తెలిపారు. అట్టి హద్దురాళ్లను కొందరు ఆక్రమణదారులు తొలగించారని పేర్కొన్నారు. ఆక్రమణదారులపై చర్యలు తీసుకొని ప్రభుత్వ భూమిని కాపాడాలని కోరారు.

నూతన ఏసీపీగా మధుసూదన్ రెడ్డి బాధ్యతలు



నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

చౌటుప్పల్ డివిజన్ నూతన ఏసిపిగా పి.మధుసూదన్ రెడ్డి సోమవారం పదవి బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ ఏసీపీగా పనిచేసిన వై మొగులయ్య హైదరాబాదుకు బదిలీపై వెళ్లారు. హైదరాబాద్ నార్త్ జోన్ ట్రాఫిక్ ఏసిపిగా విధులు నిర్వహిస్తున్న పి.మధుసూదన్ రెడ్డి చౌటుప్పల్ డివిజన్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఏసీపీ మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ శాంతిభద్రతల పరిరక్షణలో పోలీస్ యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. నూతన ఏసిపి మధుసూదన్ రెడ్డిని చౌటుప్పల్ పట్టణ, రూరల్ సర్కిల్ ఇన్స్పెక్టర్లు వి.అశోక్ రెడ్డి, ఏ.రాములు శాలువలతో సన్మానించారు.

విద్య లేకుంటే.. విజ్ఞానం లేదు

- హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్
- ఎంత స్పీడు యుగమైన పుస్తకం చదవడం మాత్రం మరవొద్దు: జిల్లా కలెక్టర్ హనుమంత్ కె జడంగే

నవతెలంగాణ-రామన్నపేట

విద్య లేకుంటే విలువలేదు, విద్య లేకుంటే విజ్ఞానము లేదని పుస్తకం చదవడం ద్వారా విజ్ఞానం పెంపొందించబడుతుందని హైకోర్టు న్యాయమూర్తి కూనూరు లక్ష్మణ్ అన్నారు. సోమవారం మండలంలోని వెల్లంకి గ్రామంలో ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయపై అంతస్తులోని సాయిసభ మందిరాన్ని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతు కే జడంగే, ఆస్కార్ అవార్డు గ్రహీత ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్‌లతో కలిసి ప్రారంభించి, అనంతరం (ద్వితీయ ముద్రణ) విఠలేశ్వర శతకం పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్యులను ఘనంగా సత్కరించారు. చంద్రబోస్ రాసిన అనేక పాటలను తను పాడి వినిపించడంతో సభికులు కరతాల ధనులతో హర్షధ్వనాలు చేశారు. హైకోర్టు న్యాయమూర్తి కే లక్ష్మణ్ మాట్లాడుతూ సాహితీవేత్త డా. కూరెళ్ళ విఠలాచార్య తనకు గురువు అని, ఆయనతో తనకు మంచి అనుబంధం ఉందన్నారు. ఆయన 64 సంవత్సరాలుగా కలలుగన్న గ్రామంలో మహా గ్రంథాలయం స్థాపించాలన్న సుదీర్ఘ స్వప్నం నేడు సహకారం అయిందని ఆయన అన్నారు. కూరెళ్ల ఇప్పటివరకు 30 పుస్తకాలు రాశారని, క్రమశిక్షణ, హార్డ్ వర్క్ వారి ఆరోగ్య రహస్యమని అన్నారు. భారత ప్రధానమంత్రి స్వయంగా మన్ కీ బాత్ లో విఠలాచార్య గారి గురించి ప్రస్తావిస్తూ గ్రంథాలయాల ఏర్పాటుకు, పుస్తకాల సేకరణకు చేస్తున్న కృషిని వివరించారని అన్నారు. చివరికి పద్మశ్రీ కూడా వారిని వరించిందని, పద్మశ్రీ వెల్లంకి గ్రామానికి వచ్చిందని, వచ్చే ఏప్రిల్ మాసంలో ఢిల్లీలో రాష్ట్రపతి చేతుల పద్మశ్రీ అందుకుంటారని, ఇది వెల్లంకికే కాదు అందరికీ గర్వకారణమని అన్నారు.



చదవడం మాత్రం మరవవద్దు: కలెక్టర్

ప్రస్తుతం మనం ఎంతో స్పీడు యుగంలో ఉన్నామని ఎంత స్పీడు యుగంలో ఉన్నా పుస్తకం చదవడం మాత్రం ఎట్టి పరిస్థితుల్లో మరువద్దని జిల్లా కలెక్టర్ హనుమంతు కె జడంగే అన్నారు. ఈ సంవత్సరం ప్రకటించిన పద్మశ్రీ పురస్కారాలలో జిల్లాకు రెండు పద్మశ్రీలు వరించాయని, చదువడం పైన ప్రేమను పెంచినందుకు కూరెళ్ల విఠలాచార్య గారికి, భగవద్గీతను బంజారా భాషలో వ్రాసినందుకు డాక్టర్ కేతావత్ సోమలాల్‌కి రావడం అందరికీ గర్వకారణమన్నారు. ఆయన గ్రామీణ ప్రాంతంలో చేస్తున్న సేవలు స్ఫూర్తిదాయకమన్నారు. గ్రామీణ యువత ఈ గ్రంథాలయాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన సూచించారు.

గ్రంథాలయమే నన్ను ఇంతవాన్ని చేసింది: చంద్రబోస్

తన స్వగ్రామమైన చల్లగరిగే గ్రామంలోని గ్రంథాలయమే తనని ఇంతవాన్ని చేసిందని ఆస్కార్ పురస్కార గ్రహీత ప్రముఖ సినీ గేయ రచయిత చంద్రబోస్ అన్నారు. తన ఇంటి పక్కనే శివాలయం మరో ప్రక్క గ్రంథాలయం ఉండేదని శివాలయంలోని భజనలు, పాటలు శ్రద్ధగా వినేవాడినని, పాడే వాడినని, గ్రంథాలయంలోని బాలసాహిత్యం పుస్తకాలను బాగా చదవడం ద్వారానే తెలుగు సాహిత్యంపై మక్కువ పెరిగిందని, ఆ గ్రంథాలయమే తనకు స్ఫూర్తిదాయకమని ఆయన అన్నారు. ప్రస్తుతం ఆ గ్రంథాలయం శిథిలావస్థకు చేరిందని దానిని పునర్ నిర్మించడానికి పూనుకున్నానని 80శాతం పనులు పూర్తయ్యాయని ఆయన తెలిపారు. డా. కూరెళ్ళ నిర్మించిన గ్రంథాలయాన్ని చూసి ఆశ్చర్యం వేసిందని, ఆలోచింపజేసిందని ఆయన తెలిపారు. సుమారు రెండు లక్షల పైచిలుకు పుస్తకాలతో గ్రంథాలయం ఏర్పాటు చేయడం సాహసోపేతమైన పని అన్నారు.

నాకు వచ్చిన పురస్కారాలన్నీ పల్లెకు అంకితం: డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య

పద్మశ్రీ పురస్కార గ్రహీత ఆచార్య కూరెళ్ళ గ్రంథాలయ స్థాపకులు డాక్టర్ కూరెళ్ళ విఠలాచార్య మాట్లాడుతూ తన ఊరు అంటే ఎంతో మమకారమని తన ఊరుకు ఏమైనా చేయాలని ఆకాంక్షతో చదువుకుంటున్న చదువుకున్న యువతకు విద్యార్థులకు పరిశోధకులకు ఉపయోగపడే విధంగా గ్రంథాలయాన్ని ప్రారంభించాలన్న తన సుదీర్ఘ సంకల్పం తనని కష్టపడేలా చేసిందని ఎంతోమంది సహకారంతో ఈ మహా గ్రంథాలయం ప్రారంభమైందన్నారు. ఎక్కడికి పోయినా ఎంత ఎత్తు ఎదిగిన కనిపెంచిన ఊరు మరవద్దని పని కట్టుకొని పల్లెకు చేరుకొని అందరితో కలిసి, పలకరించి వెళ్లాలని ఆయన అన్నారు. నాకు వచ్చిన పురస్కారాలు సత్కారాలు పల్లెకు అంకితం అని అన్నారు. పురస్కారం ద్వారా లభించిన 25 లక్షల రూపాయలకు మరో 25 లక్షల రూపాయలను సమకూర్చి 50 లక్షల రూపాయలతో నిధిని ఏర్పాటు చేసి ఆ నిధి ద్వారా వచ్చే వడ్డీతో తన తదనంతరం ఈ గ్రంథాలయం నిరంతరాయంగా నడిచేలా ఏర్పాటు చేస్తున్నట్టు తెలిపారు. రచయితల సంఘం జిల్లా అధ్యక్షులు డాక్టర్ పోరెడ్డి రంగయ్య వ్యాఖ్యాత వహించగా, గ్రంథాలయ సంస్థ అధ్యక్షులు కూరెళ్ళ నరసింహ చారి వందన సమర్పణ చేసిన ఈ కార్యక్రమంలో ప్రముఖ కవి రచయిత విమర్శకులు డాక్టర్ ఏనుగు నరసింహారెడ్డి, ఉస్మానియా విశ్వవిద్యాలయం అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ ఎన్ రఘు, అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బెల్లి యాదయ్య, డాక్టర్ కృష్ణ కౌండిన్య, మహిళాభారతి జిల్లా అధ్యక్షురాలు దాసోజు పద్మావతి, సంస్థ అధికార ప్రతినిధి నర్మదా, ఎంపీటీసీలు తిమ్మాపురం మహేందర్ రెడ్డి, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ ఎడ్ల మహేందర్ రెడ్డి, నాయకులు మేక అశోక్ రెడ్డి, పున్న రమేష్, సిరిగిరెడ్డి నర్సిరెడ్డి, సాహితి ప్రియులు, కవులు, వివిధ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

స్థానిక సమస్యల పరిష్కారానికి బాధ్యత తీసుకోవాలి

- సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా



నవతెలంగాణ-భువనగిరిరూరల్

గ్రామాలలో నెలకొన్న స్థానిక సమస్యల పరిష్కారానికి స్పెషల్ అధికారులు తగిన బాధ్యత తీసుకుని పరిష్కారం చేయాలని సీపీఐ(ఎం) రాష్ట్ర కమిటీ సభ్యులు కొండమడుగు నర్సింహ్మా కోరారు. ఆదివారం రాత్రి భువనగిరి మండల పరిధిలోని బస్వాపురం గ్రామంలో సీపీఐ(ఎం) గ్రామ శాఖ సమావేశం మద్యపురం బాల్ నర్సింహ్మా అధ్యక్షతన నిర్వహించగా ఈ సమావేశంలో కొండమడుగు నర్సింహ్మా పాల్గొని మాట్లాడారు. బస్వాపురం గ్రామంలో ఉన్న డ్రైనేజీ సరిగా లేక రోడ్ల వెంట మురికి నీరు ప్రవహిస్తుందని వెంటనే అన్ని వార్డులలో మురికి కాలువలను నిర్మించి సమస్యను పరిష్కరించాలని అన్నారు. బస్వాపురం నుండి హన్మాపురం వరకు, బస్వాపురం నుండి గంగాసానిపల్లి మీదుగా యాదగిరిగుట్ట వరకు లింకు రోడ్లను ఏర్పాటు చేయాలని, ఉసిల్లవాగుపై బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని నర్సింహ్మా డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఐ(ఎం) మండల కార్యదర్శి దయ్యాల నర్సింహ్మా, మాజీ సర్పంచ్ రాసాల వెంకటేష్, మండల కార్యదర్శి వర్గ సభ్యులు అన్నంపట్ల కృష్ణ , శాఖ కార్యదర్శి నరాల చంద్రయ్య, సభ్యులు రాసాల ఐలయ్య, కొండ్రి వెంకటేష్, మచ్చ భాస్కర్, ముదిగొండ కృష్ణ, యంఎ.రహిమాన్, కస్తూరి రమేష్, నరాల వెంకటేష్, శ్రీశైలంలు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి

ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య



నవతెలంగాణ-ఆలేరుటౌన్

ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తానని రాష్ట్ర ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య అన్నారు. పట్టణంలో సోమవారం జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో టిపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగామ ఉపేందర్ రెడ్డి తనసొంత నిధులతో నిర్మించిన వేదికను ఆయన ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వచ్చేనెల తన వేతనం ఆలేరు ప్రభుత్వ స్కూలుకు కేటాయిస్తున్నానని చెప్పారు. పాఠశాలలలో కనీస మౌలిక వసతులు, సమస్యలు ఏవైనా తమ దృష్టికి తీసుకురావాలని ఉపాధ్యాయులను కోరారు. విద్య వసతులపరంగా తనవంతు బాధ్యత నిర్వర్తిస్తానన్నారు. అనంతరం విద్యార్థులు పేరిణి నాట్యం చేశారు. దాత జనగామ ఉపేందర్ రెడ్డి తన సొంత నిధులతో ఎన్నో సేవా కార్యక్రమాలు చేస్తున్నాడని, ఆయన ప్రభుత్వం నుండి ఉన్నత పదవులు అధిరోహించాలని పేర్కొన్నారు. అనంతరం శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ గంధ మల్ల అశోక్, శ్రీశైలం, నాయకులు నీలం పద్మా వెంకటస్వామి, కె.వెంకటేశ్వరరాజు ఎంఎ ఎజాజు, టి కుమార్, బి భాస్కర్ , ఎండి సలీం, ఎం శ్రీకాంత్, సతీష్, నరసింహులు, ప్రధానోపాధ్యాయురాలు శ్యామసుందరి ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

కబ్జాకు యత్నించిన వారిపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-చౌటుప్పల్

పట్టణంలోని సర్వేనెంబర్ 356లో వక్ఫ్ బోర్డు భూమిని కబ్జాకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని వక్ఫ్ భూముల పరిరక్షణ వేదిక జిల్లా కన్వీనర్ ఎమ్ఎ.ఇక్బాల్ డిమాండ్ చేశారు. సోమవారం పట్టణంలోని ఎఎంఆర్ ఫంక్షన్‌హాల్‌లో నిర్వహించిన రౌండ్‌టేబుల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. కొంతమంది అధికారులు కబ్జాదారులకు వంత పాడుతున్నారని ఆరోపించారు. పట్టణంలోని వక్ఫ్ భూములను కొంతమంది రాజకీయ పలుకుబడి కలిగిన వ్యక్తులు కబ్జా చేసే ప్రయత్నం చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో ఎమ్‌డి.పాషా, ఎమ్‌డి.గౌస్, పాషా, ఎస్‌కె.లతీఫ్, ఎమ్‌డి.ఖలీల్, సీపీఐ(ఎం) పట్టణకార్యదర్శి బండారు నర్సింహా, ఎమ్‌డి.హన్నూబాయి, ఎమ్‌డి.బాబాషరీఫ్, రహమాన్, ఎస్‌కె.మున్న, ఎమ్‌డి.హమీద్, ఎమ్‌డి.ఘోరేబాయ్, మహ్మద్ కైఫ్, ఎమ్‌డి.రఫీ పాల్గొన్నారు. అనంతరం నూతనకమిటీని ఎన్నుకున్నారు.

ముగ్గురు పిల్లలను వదిలెల్లిన తండ్రి

- బాలల సంరక్షణ కేంద్రానికి తరలింపు



నవతెలంగాణ-బొమ్మలరామారం

కుషాయిగూడ ప్రాంతానికి చెందిన హరిశంకర్ రెడ్డి రెండు నెలల క్రితం ఉపాధి కోసం బొమ్మలరామారం మండలంలోని కిరాయి ఇంటిని తీసుకుని తన ముగ్గురు పిల్లలనీ ఆ ఇంటిలోనే వదిలిపెట్టి వెళ్లిపోయాడు. పిల్లలను స్థానికులు గుర్తించి పోలీసుకు, మహిళా శిశు సంక్షేమ శాఖ వారికి సోమవారం సమాచారం అందించడంతో పిల్లలను రెస్క్యూ చేసి బాలల సంక్షేమ సమితి యాదాద్రి భువనగిరి ముందు హాజరు పరచగా వారు పిల్లలకి రక్షణ సంరక్షణ నిమిత్తం బాలల సంరక్షణ కేంద్రాలలో వసతి కల్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్సై శ్రీనివాస్ రెడ్డి, శిశు సంక్షేమ శాఖ నుండి హరిబాబు, నందిని ఉన్నారు.

సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతి



నవతెలంగాణ-ఆలేరుటౌను

ఆలేర్ పట్టణంలో సోమవారం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆవరణలో ప్రభుత్వ విప్, శాసన సభ్యులు, బీర్ల ఐలయ్యని కలిసి సమగ్ర శిక్ష ఉద్యోగులు తమ సమస్యలు పరిష్కరించాలని కోరుతూ వినతిపత్రం అందజేశారు. పేస్కేల్, హెల్త్ కార్డ్స్, మహిళలకు ప్రసూతి సెలవులు, చనిపోయిన కుటుంబాలకు ఎక్స్ గ్రేషియో ఇప్పించెల ప్రభుత్వం దృష్టి కి తీసుకెళ్లాలని రెప్రజెంటేషన్ వినతిలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సి.ఆర్.పి మద్దెల తిరుపతి, బండ శ్రీనివాస్ పాల్గొన్నారు.

సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న బీర్ల



నవతెలంగాణ-తుర్కపల్లి

మండల కేంద్రంలో నిర్వహించిన సంత్ సేవాలాల్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య పాల్గొన్నారు. ముందుగా తెలంగాణ తల్లి విగ్రహం నుండి సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుక ప్రాంతం వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. అనంతరం సేవాలాల్ చిత్రపటం వద్ద సంప్రదాయ పూజ భోగ్ బండర్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. ఈ సారి సేవాలాల్ జయంతి కోసం నియోజకవర్గానికి 96 వేల రూపాయల నిధులు మంజూరు చేసారాని తెలిపారు. జిల్లాలో కూడా బంజారా భవనంతో పాటు సేవాలాల్ మందిరాన్ని నిర్మాణం చేయడం కోసం ప్రభుత్వం ఆలోచిస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బంజారాలు, నాయకులు పాల్గొన్నారు.

కరాటే పోటీల్లో కొల్లూరు విద్యార్థుల ప్రతిభ



నవతెలంగాణ-ఆలేరుటౌన్

రుద్రమదేవి షోటేఖాన్ కరాటే డూ సెల్ఫ్ డిఫెన్స్ అకాడమీ ఆధ్వర్యంలో జరిగిన ఫోర్త్ నేషనల్ ఛాంపియన్ షిప్ 2024 హైదరాబాద్‌లో నిర్వహించిన కరాటే పోటీలలో ఆలేరు మండలంలోని జడ్పీహెచ్ఎస్ కొల్లూరు పాఠశాలకు చెందిన 12 మంది విద్యార్థినులు పోటీల్లో ప్రతిభ కనబరిచారు. ఎం సౌమ్య, ఏ ప్రణవి ఇద్దరు గోల్డ్ మెడల్స్ ఎస్ శిరీష, ఏ భవ్యశ్రీ, జి స్నేహలత, జి వెన్నెల, నలుగురు సిల్వర్ మెడల్స్, ఆరుగురు కాంస్య పతకాలు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థినులను పాఠశాల ప్రధానోపాధ్యాయులు భూషపాక రాములు, పాఠశాల బృందం డి .పద్మ కుమారి, ఎస్. సంధ్య, విజయ్ కుమార్, కొడపాక సత్యనారాయణ, అరుణకుమారి, కొరుటూరు సత్యనారాయణ, పిఈటి బి లావణ్య గ్రామస్తులు అభినందించారు.

జీవో నెం.60 ప్రకారం వేతనాలు చెలించాలి

- ఏఐటీయూసి రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి జిల్లా హాస్పిటల్‌లో పనిచేస్తున్న శానిటేషన్ మరియు సెక్యూరిటీ గార్డ్స్ కార్మికులకు జీవో నెంబర్ 60 ప్రకారం రూ.15,600 వేతనం, పెండింగ్‌లో ఉన్న 2 నెలల జీతం వెంటనే చెల్లించాలని ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ డిమాండ్ చేశారు. సోమవారం తెలంగాణ మెడికల్ కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ (ఏఐటీయూసీ) ఆధ్వర్యంలో జిఓ. 60 ప్రకారం వేతనాలు చెల్లించాలని ఉదయం హాస్పిటల్‌లోని అత్యవసర విభాగం ఎదుట కార్మికులు గంట సేపు తమ విధులను బహిష్కరించి ధర్నా నిర్వహించారు. అనంతరం కలెక్టరేట్ ప్రజావాణిలో జిల్లా అదనపు కలెక్టర్ భాస్కర్ రావుకి సమ్మె నోటీస్ అందజేసి మాట్లాడారు. పిఎఫ్ ఈఎస్ఐ సక్రమంగా అమలు చేసి ఇవ్వని వారికి వెంటనే ఇవ్వాలని, 8 గంటల పని విధానాన్ని అమలు చేసి 3 షిఫ్ట్‌లు వెంటనే అమలు చేయాలని, సంవత్సర కాలంగా తక్కువ ఇచ్చిన వేతనం వెంటనే చెల్లించాలని, ప్రతి నెల 5వ తేదీన జీతాలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ డిమాండ్లని పరిష్కరించని యెడల మార్చి 3 నుంచి నిరవధిక సమ్మె చేయనున్నట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా కార్యవర్గ సభ్యులు సామల శోభన్ బాబు, శానిటేషన్ కార్మికులు మేడబోయిన లక్ష్మమ్మ, గుండు వాణి, రాచకొండ పుష్ప, జేరిపోతుల కమలమ్మ, దండు సుగుణ, ఇస్తారమ్మ, కృష్ణ, సులోచన, కృష్ణవేణి, లలిత, భారతమ్మ, హేమలత, శారద, నాగరాణి, మహేందర్‌లు పాల్గొన్నారు.

విద్యార్థులు అన్ని రంగాలలో ముందుండాలి

నవతెలంగాణ-భూదాన్‌పోచంపల్లి

విద్యార్థులు అన్ని రంగాల్లోనూ ముందుండాలని శాంతినికేతన్ హైస్కూల్ కరస్పాండెంట్, ప్రధానోపాధ్యాయులు ఎడ్ల తిరుమలరెడ్డి, కే దామోదర్ రెడ్డి అన్నారు. శ్రీ మార్కండేశ్వర స్వామి 47వ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆదివారం పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన సంస్కృతి కార్యక్రమాలలో శాంతినికేతన్ హైస్కూల్ చెందిన విద్యార్థులు ద్వితీయ బహుమతి సాధించడం పట్ల వారు మాట్లాడారు. ఈ సందర్భంగా విద్యార్థులను ఉపాధ్యాయ బృందం లలిత, రవళి, సంధ్య, శారద, సునీత, సంతోష్, అంకిత, మౌనిక, నరేష్ విద్యార్థులను అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి బహుమతులు మరెన్నో సాధించాలని అన్నారు. పద్మశాలి యువజన సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యాసరచనలో శాంతినికేతన్ చెందిన సిరి చందన ఏడవ తరగతి ప్రత్యేక బహుమతి సాధించడంతో బహుమతిని అందజేశారు. ఈ కార్యక్రమంలో పద్మశాలి యువజన సంఘం అధ్యక్షులు యుగంధర్ సూరపల్లి రాము కమిటీ సభ్యులు, కోటేశ్వర స్వామి దేవాలయం చైర్మన్ ధర్మకర్త మండలి సభ్యులు పాల్గొన్నారు.

బీసీ కులగణన పట్ల హర్షం



నవతెలంగాణ-భువనగిరి

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బీసీల కులగణన చేపడతామని ప్రవేశపెట్టిన తీర్మానాన్ని స్వాగతిస్తూ జిల్లా కేంద్రంలోని జ్యోతిరావు పూలే విగ్రహం వద్ద బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహ స్వామి ఆధ్వర్యంలో సోమవారం సంబరాలు జరిపారు. అనంతరం మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ ప్రభుత్వం బీసీల పట్ల వివక్ష చూపకుండా అన్ని రకాలుగా ఆలోచిస్తుందని ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు కొత్త నరసింహస్వామి రాష్ట్ర ప్రభుత్వానికి బీసీ సంక్షేమ మంత్రి పొన్న ప్రభాకర్ కి ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య, స్థానిక ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి ధన్యవాదాలు తెలుపారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు గొట్టిపాముల బాబురావు, ఉద్యోగ సంఘాల నాయకులు మాటూరి అశోక్, మాజీ కౌన్సిలర్లు కుక్కదువ్వు సోమయ్య, డిఎస్ చారి, సాబన్కార్ వెంకటేష్, ఎరుకల వెంకటేష్ గౌడ్,కూర శివకుమార్, అశోక్ చారి, సాంబెష్, మెడిగా జగదీశ్ , బీసీ సంఘం నాయకులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి కబడ్డీ పోటీలు ప్రారంభం



నవతెలంగాణ-సంస్థాన్‌నారాయణపురం

మండలంలోని సర్వేల్ గ్రామంలో సోమవారం శ్రీరామలింగేశ్వర స్వామి 91వ వార్షిక బ్రహ్మోత్సవాల జాతర సందర్భంగా రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను చౌటుప్పల్ మున్సిపల్ చైర్మెన్ వెండి రాజు, ఎంపీపీ గుత్త ఉమా దేవాలయ కమిటీ చైర్మన్ గుత్త శేఖర్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేష్ గౌడ్, సర్వేల్ ఎంపిటిసి ఈసం యాదయ్య, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ముద్దంగుల నరసింహ, మండల అధ్యక్షుడు ఏపూరి సతీష్, నాయకులు నోముల మాధవరెడ్డి,షేక్ షబ్బీర్, సుక్క స్వామి,బోయ నరసింహ, జక్కిడి చంద్రారెడ్డి, గాదరి శంకరయ్య, ఎల్లంకి చంద్రయ్యగౌడ్, మానుపాటి సతీష్, చిలకరాజు రాజు, వెల్లంకి సాయి, కొండల లింగస్వామి, అజాస్, వడ్డేపల్లి రాజు, నందగిరి జగత్, తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా స్వపరిపాలనా దినోత్సవం

నవతెలంగాణ-వలిగొండరూరల్

మండల పరిధిలోని వర్కట్‌పల్లి గ్రామంలో మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయులు హనీఫ్ అహ్మద్ మాట్లాడుతూ విద్యార్థులు ఉపాధ్యాయులుగా, అధికారులుగా, ప్రజాప్రతినిధులుగా వ్యవహరించడం వలన నాయకత్వ లక్షణాలు సృజనాత్మకత పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు మహేశ్వర్, శ్రీనివాసులు, స్వప్న, కిష్టయ్య, గీతారెడ్డి, సంతోష, తదితరులు పాల్గొన్నారు.



పారిజాత హాస్పిటల్‌ను ప్రారంభించిన కుంభం

నవతెలంగాణ-భువనగిరి రూరల్

భువనగిరి పట్టణంలో నూతనంగా ఏర్పాటు చేసిన పారుజాత మల్టీ స్పెషాలిటీ హాస్పటల్ ను భువనగిరి శాసనసభ్యులు కుంభం కుమార్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోవార్డు కౌన్సిలర్ పంగరెక్క స్వామి ఫ్లోర్ లీడర్ ప్రమోద్ కుమార్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు కనకుంట్ల బాబురావు మాజీ వైస్ ఎంపీపీ ముడేపు శ్రీనివాస్ గౌడ్ యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు కొండల్ తరుణ్ సురేష్ పాల్గొన్నారు.

సీసీ కెమెరాలు ప్రారంభం..

భువనగిరి పట్టణంలోని ప్రగతి నగర్ మరియు ఓంకార్‌నగర్‌లో గుర్రాల లక్ష్మమ్మ ఫౌండేషన్ అధ్యక్షులు గుర్రాల సంతోష శ్రీనివాస్ సుమారు రూ.10 లక్షల వ్యయంతో మొత్తం వార్డులో సీసీ కెమారాలు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్ రెడ్డి పాల్గొని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో పొత్నాక్ ప్రమోద్ కుమార్ తాంగెళ్ల పల్లి రవి కుమార్, పోతాం శెట్టి వెంకటేశ్వర్లు బర్రె జహంగీర్ పాల్గున్నారు.

పున:ప్రాణ ప్రతిష్ఠ మహోత్సవంలో... ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

నవతెలంగాణ-రాజాపేట

మండలం బేగంపేట గ్రామంలో శ్రీ వీర సోమేశ్వర స్వామి పున:ప్రాణ ప్రతిష్ఠ మహెూత్సవంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య సోమవారం పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు బీర్ల ఐలయ్య కి ఘన స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య మాట్లాడుతూ గ్రామంలో ఆధ్యాత్మిక భావం పెంపొందించుకోవాలని బేగం పేట గ్రామ ప్రజలు, తెలంగాణ ప్రజలందరూ, సుఖ సంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మహేందర్ గౌడ్, పెంటయ్య గౌడ్, శ్రీశైలం,గౌటేలక్ష్మణ్, బాలయ్య,నవీన్ కుమార్, కేదార్ గౌడ్, సత్యనారాయణ , బక్కయ్య , రాంజీ నాయక్, పాండు, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయి డ్రామా పోటీలకు కొలనుపాక విద్యార్థులు

నవతెలంగాణ-భువనగిరి

ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ (ఎల్టా) ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాలో జరిగినటువంటి డ్రామా పోటీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కొలనుపాక, ఆలేరు మండలం విద్యార్థులు ప్రథమ స్థానంలో నిలిచి రాష్ట్రస్థాయికి ఎంపికయ్యారు. ఈ సందర్భంగా ఇంగ్లీష్ లాంగ్వేజ్ టీచర్స్ అసోసియేషన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు ఎస్ కృష్ణారెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎం. మోహన్ రావు ఆ విద్యార్థులకు అభినందించారు. రాష్ట్రస్థాయిలో కూడా ఉత్తమ ప్రతిభ కనబరిచి మొదటి స్థానంలో నిలిచి జిల్లాకు పేరు తేవాలని కోరారు. అభినందించిన వారిలో గైడ్ టీచర్స్ హసీనా బేగం, స్వరూప రాణి ఉన్నారు.

కాంగ్రెస్‌లో చేరిన బీఆర్ఎస్ కౌన్సిలర్



నవతెలంగాణ-భువనగిరి

భువనగిరి పట్టణంలోని విద్యానగర్ కౌన్సిలర్ అవంతిక బీఆర్ఎస్ నుండి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి సమక్షంలో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఎన్నికల ముందు బీఆర్ఎస్ తరపున ప్రచారం నిర్వహించి తిరిగి ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో చేరారు.

నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక
4
నల్లగొండ, సూర్యాపేట
యాదాద్రిభువనగిరి
మంగళవారం | ఫిబ్రవరి 20, 2024 | www.navatelangana.com

కేంద్ర ప్రభుత్వ పథకాలను చేరవేయాలి

• రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనూరి వీరారెడ్డి

నవతెలంగాణ-చండూరు



కేంద్ర ప్రభుత్వ పథకాలు మోడీ ప్రభుత్వం సాధించిన విజయాలను ప్రజల కు చేరవేయటానికి బీజేపీ తెలంగాణ శాఖ విజయ సంకల్ప యాత్ర చేపట్టిందని, విజయసంకల్ప యాత్రను విజయవంతం చేయాలని ఆ పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు దొనూరి వీరారెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. సోమవారం గట్టుప్పల మండల కేంద్రం లో ముఖ్య కార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. కేంద్రంలో మరో సారి మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందన్నారు.ఈ కార్యక్రమంలో కార్యకర్తలు ,ప్రజలు అధిక సంఖ్య లో పాల్గొని విజయవంతం చేయాలని కోరడం జరిగింది. ఈ కార్యక్రమంలో గట్టుప్పల మండల బీజేపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

బుగ్గ మాధారం ప్రాథమిక పాఠశాలకు టాయిలెట్స్ సౌకర్యం కల్పించిన జువారి పరిశ్రమ

నవతెలంగాణ-చింతలపాలెం

మండలంలో బుగ్గమాధవరం గ్రామప్రాథమిక పాఠశాలలో సీఎస్ఆర్ నిధులతో జువారి సిమెంట్ లిమిటెడ్ వారు టాయిలెట్స్ నిర్మించి ఇచ్చారని ఉపాధ్యాయుడు మాన్‌సింగ్ తెలిపారు. ఎదాదాపు లక్షా ఎనభై వేల రూపాయల వ్యయంతో నిర్మించిన ఈ టాయిలెట్స్‌ను సోమవారం కంపెనీ ప్రతినిధులు పవర్ ప్లాంట్ హెడ్ కె.పాపారావు, హే.చ్.ఆర్ హెడ్ పద్మాసింగ్ పాటిల్‌లు ప్రారంభించారు. ప్రాథమిక పాఠశాల నందు టాయిలెట్స్ లేకపోవడం వల్ల విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతూ ఆసౌకర్యం గా ఉండేదని ,జువారి సిమెంట్ యాజమాన్యం వారు వెంటనే స్పందించి టాయిలెట్స్ నిర్మించడం వల్ల మంచి వసతి ఏర్పడిందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కంపెనీ సిఎస్ఆర్ సీనియర్ మేనేజర్ కరణం లుగేంద్ర పిళ్ళై, గ్రామస్తులు పాల్గొన్నారు.

జీపీ పెండింగ్ బిల్లులను విడుదల చేయాలి

• గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు నిధులు కేటాయించాలి
• సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి.జహంగీర్ డిమాండ్

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్



గ్రామ పంచాయతీ పెండింగ్ బిల్లులను ప్రభుత్వం తక్షణమే విడుదల చేయాలని, పంచాయతీ ప్రత్యేక అధికారులకు నిధులు కేటాయించాలని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. సోమవారం మండల పరిధిలోని జైకేసారం గ్రామంలో సీపీఐ(ఎం) మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. గత సర్పంచుల పెండింగ్ బిల్లులు విడుదల చేయకపోవడంతో ఆఫీసుల చుట్టూ తిరుగుతున్నారని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వేతనాలు నాలుగు నెలలుగా వేతనాలు చెల్లించకపోవడంతో కార్మికులు అయోమయానికి గురవుతున్నారని అన్నారు. గ్రామ పంచాయతీలకు ప్రత్యేక అధికారులు మాత్రమే నియమించారని నిధులు మాత్రం కేటాయించలేదని, తక్షణమే గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులకు ప్రత్యేక నిధి కేటాయించాలని అన్నారు. ఖాళీ ఖజానాతో గ్రామ పంచాయతీలు నిధులు లేక విలవిల బోతున్నాయని పరిపాలన అగమ్యగోచ రంగా మారిందని అన్నారు. రాబోయేది వేసవి కాలమని నీటి ఎద్దడి నుండి ప్రజలను కాపాడాలని, నిధులను కేటాయించి పటిష్టమైన ప్రణాళిక రూపొంది ంచాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. పల్లెలు బాగుంటేనే రాష్ట్రం ప్రగతి పదం వైపు దూసుకెళ తుందని ఎండి.జహంగీర్ గుర్తు చేశారు. మండల కమిటీ సమావేశంలో జిల్లా కమిటీ సభ్యులు బూరుగు కృష్ణారెడ్డి, పార్టీ మండల కార్యదర్శి గంగాదేవి సైదులు,జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేశం, పార్టీ మండల కార్యదర్శివర్గ సభ్యులు చిరిక సంజీవరెడ్డి, రాగిరి కిష్టయ్య మండల కమిటీ సభ్యులు మర్రి రాంరెడ్డి, పల్లె మధుకృష్ణ, పొట్ట శ్రీనివాస్, కొండే శ్రీశైలం, బోయ యాదయ్య, పల్లె శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణిలో అధికారులు తప్పక పాల్గొనాలి

•కలెక్టర్ ఎస్.వెంకట్రావ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్



జిల్లాలో ప్రతి సోమవారం నిర్వహించే ప్రజావాణిలో జిల్లా, మండల స్థాయి అధికారులు ఆయా చోట పాల్గొనాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఏర్పాటు చేసిన ప్రజావాణి కార్యక్రమానికి అదనపు కలెక్టర్ ఏ. వెంకటరెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రతి సోమవారం ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా, మండల స్థాయి అధికారులు ఆయా చోట తప్పక పాల్గొనాలని సూచించారు. వర్ష భావ పరిస్థితులు వలన వచ్చే వేసవి దృష్ట్యా గ్రామీణ, పట్టణ ప్రాంతాలలో ఎక్కడ కూడా తాగునీరు సమస్య ఉత్పన్నం కాకుండా ప్రత్యేక దృష్టి పెట్టాలని సూచించారు.రాష్ట్ర ప్రజావాణి కార్యక్రమం ద్వారా జిల్లాలకు అందిన 319 దరఖాస్తులలో 215 పరిష్కరించినట్టు తెలిపారు. 104 దరఖాస్తులు పరిష్కార దశలో ఉన్నాయని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో అన్ని శాఖల అధికారులు, సిబ్బంది డేటా ఎంట్రీ త్వరితిగతిన పూర్తి చేయాలని ఇంకా అందించని అధికారులు సత్వరమే అందించాలని సూచించారు. ప్రజావాణిలో భూ సమస్యలకు సంబంధించిన అర్జీలు 24 ,ఇతర శాఖలకు సంబంధించి 37 మొత్తం 51 అర్జీలు అందాయని తెలిపారు. ఈ కార్యమకమంలో జెడ్పీ సీఈఓఅప్పారావు, పీడీ మధుసూదన్ రాజు, డీఎఫ్ఓ సతీష్ కుమార్, డిఎస్ఓ మోహన్ బాబు, డీటీడీఓ శంకర్, డీఎంహెచ్ వొ డా.కోటచలం, ఎఫ్‌డీఓ రూపేందర్ సింగ్, ఏఓ సుదర్శన్ రెడ్డి, జిల్లా అధికారులు, సిబ్బంది, అర్జీదారులు తదితరులు పాల్గొన్నారు.

పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

జిల్లాలో వచ్చే మార్చి 3న చేపట్టే పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ వైద్య, అనుబంధ శాఖల అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని జిల్లా స్థాయి సమన్వయ కమిటీ సమావేశంలో అదనపు కలెక్టర్ ఏ. వెంకట రెడ్డి తో కలసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని జి.పి.లు, మున్సిపాలిటీలలో పల్స్ పోలియో కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని తెలిపారు. జిల్లాలో 0-5 పిల్లలు 92,965 మంది ఉన్నారని 774 బూత్ లు ఏర్పాటు చేశామని అన్నారు. అన్ని పి.హెచ్.సి.లు, ప్రధాన ఆసుపత్రులలో అలాగే ప్రధాన కూడలులు , బస్ స్టాండ్స్, అంగన్వాడీ కేంద్రాలు, నది పరివాహక ప్రాంతాలలో పల్స్ పోలియో కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశించారు. .ఈ సమావేశంలో జెడ్పీ సీఈఓ అప్పారావు, పీడీ మధుసూదన్ రాజు, డిఎంహెచ్ ఓ డా. కోటా చలం, డిఐఓ డా. వెంకటరమణ, డి డబ్ల్యు ఓ.వైద్యాధికారులు తదితరులు పాల్గొన్నారు.

సమాజ నిర్మాణంలో తల్లిదండ్రుల బాధ్యత కీలకం

•ఆలేరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి డా. సూర సుమలత

నవతెలంగాణ-ఆలేరుటౌను



అవినీతి, అన్యాయం, అశాంతి లేని మంచి సమాజ నిర్మాణం కొరకు తల్లిదండ్రులు తమ బిడ్డలను సరియైన విధంగా తీర్చిదిద్దాలని, సమాజ నిర్మాణంలో తల్లిదండ్రులదే కీలక బాధ్యత అని ఆలేరు కోర్టు జూనియర్ సివిల్ జడ్జి డాక్టర్ సూర సుమలత, వందేమాతరం ఫౌండేషన్ చైర్మన్ వందేమాతరం రవీంద్ర అన్నారు. ఆలేరు శ్రీ రామకృష్ణ విద్యాలయంలో సోమవారం జరిగిన రామకృష్ణ పరమహంస 188వ జయంతి, పాఠశాల 40వ వార్షికోత్సవ కార్యక్రమంలో వారు ముఖ్య అతిథులుగా పాల్గొని మాట్లాడారు. మనం బిడ్డలను ఎలా పెంచితే అటువంటి సమాజమే నిర్మాణమవుతుందని, తల్లిదండ్రులే బిడ్డల యొక్క తొలి గురువులని తెలిపారు. ఇంట్లో ఎలాంటి వాతావరణం ఉంటే అటువంటి వ్యక్తిత్వాలు గల బిడ్డలు తయారవుతారని అన్నారు. ఈనాటి బిడ్డలే రేపటి నాయకులవుతారని, మంచి నాయకులను సమాజానికి అందించవలసిన బాధ్యతను తల్లిదండ్రులు తీసుకోవాలని వారు తల్లిదండ్రుల నుద్దేశించి అన్నారు. గత నాలుగు దశాబ్దాలుగా అలుపెరుగకుండా విద్యాసేవను కొనసాగిస్తున్న పాఠశాల వ్యవస్థాపకులు బండిరాజుల శంకర్ సేవలను కొనియాడారు. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆహ్వానితులను అలరించాయి. బండిరాజుల శంకర్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ఆలేరు మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, యాదాద్రి భువనగిరి జిల్లా రచయితల సంఘం అధ్యక్షులు డా. పోరెడ్డి రంగయ్య, విద్యార్థుల తల్లిదండ్రులు, పాఠశాల వైస్ ప్రిన్సిపాల్ తరిగొప్పుల రమేశ్, ఆచార్యులు జూకంటి సిద్ధులు, నారగోని భీమేశ్, బొడ్డు రమేశ్, గుగ్గిళ్ళ జయమ్మ, మాడిశెట్టి వాణిశ్రీ, కదారి పరమేశ్వరి, కాయితి అన్నపూర్ణ, అంబాల ప్రసన్నలక్ష్మి, పెండెం విజయ భవాని, అప్పాల స్వరూప, మైలబోయిన పావని, ఆత్మకూరి దీపిక, యెనగందుల కవిత, యానాల సరస్వతి, గుండు లలిత, వంగపల్లి శ్వేత, పిడిశెట్టి భవాని మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్‌లో నీలగిరి ఐఎంఏ డాక్టర్లు ప్రథమ స్థానం

నవతెలంగాణ-నల్లగొండటౌన్



దేవరకొండలో జరిగిన ఆరవ డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ టోర్నమెంట్ లో సోమ వారం నల్లగొండ నీలగిరి ఐఎంఏ డాక్టర్లు ప్రథమ స్థానంలో గెలు పొందారు. ఈ టోర్నమెంట్‌లో ఉమ్మడి నల్గొండజిల్లాకి చెందిన ఐదు టీములు పాల్గొన్నారు. ఈక్రీడా సమరంగంలోనల్గొండ ఛాంపియన్స్, మిర్యాలగూడ మాస్టర్స్, సూర్యాపేట సన్రైజర్స్ కోదాడ కింగ్స్, దేవరకొండ డేరి డెవిల్స్ జట్లు పాల్గొన్నాయి. పోటాపోటీగా సాగిన ఈ క్రీడల్లో నల్గొండ ఛాంపియన్స్ ప్రథమ స్థానంలో టోపీ అందుకున్నారు. రెండవ బహుమతిని దేవరకొండ డేరి డెవిల్స్ అందుకున్నారు. ఈ క్రీడల్లో పాల్గొనడానికి వచ్చిన అన్ని జట్ల సభ్యులు డాక్టర్లు కూడా చాలా ఉల్లాసంగా ఉత్సాహంగా స్నేహపూర్వక వాతావరణం లో ఒకరినొకరు పలకరించుచు, ప్రేమించుచు, ఒకరిని ఒకరిపై ఒకరు పై చేయి సాధించే విధంగా ఒక క్రీడా స్ఫూర్తిని చాటినారు. నల్గొండ చాంపియన్స్‌ను ముందుండి విజయపథంలో నడిపించిన డాక్టర్ పుల్లారావును పలువురు ప్రశంసలతో హర్షించారు. నల్గొండ ఛాంపియన్స్ ఆరవ డాక్టర్స్ ప్రీమియర్ లీగ్ ఛాంపియన్షిప్ ట్రోఫీని గెలుపొందినందుకు ఐఎంఏ నీలగిరి ప్రెసిడెంట్ డాక్టర్ అనితరాణి , వారి కార్యవర్గ సభ్యులు నీలగిరి ఐఎంఏ సీనియర్ డాక్టర్లు అభినందనలు తెలియజేశారు. స్థానిక దేవరకొండ ఎమ్మెల్యే గారు గౌరవనీయులు బాలునాయక్ ఈ పోటీలలోమ్యాన్ ఆఫ్ ది టోర్నమెంట్ గా డాక్టర్ అనిల్ రాపోలు, మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ గా డాక్టర్ ప్రవీణ్, బెస్ట్ బ్యాట్స్మెన్ గా వినయ్, బెస్ట్ బౌలర్గా డాక్టర్ సుహాస్, డాక్టర్ రఘు, డాక్టర్ కిరణ్, డాక్టర్ వినోద్,అత్యద్భుతంగా అతివేగంగా బెస్ట్ క్యాచ్ పట్టినందుకు కెప్టెన్ డాక్టర్ పుల్లారావుకు స్పెషల్ మమెంటోస్ స్థానిక ఎమ్మెల్యే బాలు నాయక్ చేతుల మీదుగా అందుకున్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ రాములు, నాయక్, డాక్టర్ మూర్తి, డాక్టర్ విజయ్, డాక్టర్ వెంకట్ రెడ్డి,డాక్టర్ వేణుధర్ రెడ్డి, డాక్టర్ అశ్విన్, డాక్టర్ హర్ష,డాక్టర్ సురేష్, డాక్టర్ సుధీర్, డాక్టర్ సంతోష్ డాక్టర్ రామ్ మనోహర్ నాగేంద్రబాబు, డాక్టర్ కృష్ణ, శశి, తాజ్ శ్రీను,మధు, ఉమామహేశ్వర్, తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి విద్యార్థులకు అల్పాహారం

నవతెలంగాణ- నేరేడుచర్ల



దాతల సహకారంతో నేరేడుచర్ల లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో నేరేడుచర్ల పాలకవీడు ,గరిడేపల్లి మండలంలో గల18 జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి చదువుతున్న విద్యార్థులకు ఉదయం సాయంత్రం అదనపు తరగతుల నిర్వహణ సమయంలో అల్పాహారం అందించుటకు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాలలో భాగంగా జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మేడారం నందు అల్పాహార కార్యక్రమానికి దాత రాచకొండ శ్రీనివాసరావు సహకరించగా కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు శోభన్ అధ్యక్షతన ప్రారంభించారు. కార్యక్రమంలో క్లబ్ అధ్యక్షుడు చల్లా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ విద్యార్థులు అల్పాహారం పంపిణీ కార్యక్రమాన్ని సద్వినియోగపరుచుకొని ఉత్తమ ఫలితాలు సాధించాలని కోరారు. జోన్ చైర్మన్ ఎడవల్లి సత్యనారాయణ రెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో చదివే పేద విద్యార్థులు అర్ధాకలితో రావడం గమనించామన్నారు. ఉదయం సాయంత్రం వేళల్లో వారికి అల్పాహారం అందిస్తే హాజరు శాతం పెరగడంతో పాటు ఫలితాలు ఆశించిన స్థాయిలో ఉంటాయని అన్నారు. ఈ కార్యక్రమంలోడిస్ట్రిక్ చైర్మన్ బట్టు మధు కార్యదర్శి జిలకర రామస్వామి ఉపాధ్యాయని ఉపాధ్యాయులు ఆర్ వెంకట్ రెడ్డి, ఆర్ సత్యనారాయణ, జి కవిత, వై గంగయ్య ,టి జె చారి, భాస్కర్ ,విజయ పాల్గొన్నారు.

ప్రజావాణి దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలి

•జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్‌రావు

నవతెలంగాణ-భువనగిరిరూరల్



ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తులను వెంటనే పరిష్కరించాలని జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ ఏ.భాస్కర్ రావు, జిల్లా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ జి వీరారెడ్డి అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేటు కార్యాలయం లోని సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వారు పలు వినతులను స్వీకరించి మాట్లాడారు. బీబీనగర్ మండలంలో గత ప్రభుత్వ హయాంలో కేటాయించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు పట్టాలు ఇప్పించాలని, నేల పట్ల గ్రామంలో శాలివాహన సంఘం స్థలాన్ని ఇతరులు కబ్జ చేశారని, తిరిగి ఇప్పించాలని, భువనగిరి వాసులు డబుల్ బెడ్ రూమ్ కోసం, ఆత్మకూర్ మండలం రహీంఖాన్ పేటకు చెందిన వెంకటయ్య సదరం సర్టిఫికెట్ కోసం వినతి పత్రాలు అందజేశారు. మొత్తం 21 దరఖాస్తులను స్వీకరించగా అందులో రెవిన్యూ శాఖ 12, జిల్లా పంచాయతీ అధికారి 6, మున్సిపాలిటీ, టౌన్ ప్లానింగ్, వైద్య శాఖలు ఒక్కొక్కటి చొప్పున ఉన్నాయి. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కార్య నిర్వహణ అధికారి ఎన్ శోభారాణి, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి ఎంఏ కృష్ణన్, కలెక్టరేట్ పరిపాలన అధికారి జగన్మోహన్ ప్రసాద్, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ప్రారంభమైన సమ్మక్క సారక్క జాతర

•ఉమ్మడి నల్గొండ, పల్నాడు, గుంటూరు జిల్లాల నుంచి భారీగా రానున్న భక్తులు
•చిన మేడారంగా పేరుపొందిన పొట్టి చెలిమ సమ్మక్క సారక్క జాతర

నవతెలంగాణ-పెద్దవూర

నల్గొండ జిల్లా నాగార్జున సాగర్ నియోజకవర్గం పెద్దవూర మండలం నీమా నాయక్ తండా పంచాయతీ పరిధిలోని పొట్టిచెలిమ వద్ద వెలసిన గిరిజనుల ఆరాధ్య దైవాలుగా కొలుస్తున్న, సమ్మక్క సారక్క జాతర సోమవారం నుంచి ప్రారంభమైంది.ఆలయ ధర్మ కర్త గుంజా అంజమ్మ సోమవారం విలేకరులతో తెలిపారు. ఈసందర్భంగా మాట్లాడుతూ తమిళనాడు దివంగత సిఎం జయలలిత పిఏ మీనమ్మ తరుపున అమ్మ వారికీ పసుపు, కుంంకుమ, గంధం, బెల్లం, నూతన పట్టువస్త్రాలు ప్రతిజాతరకు పంపిస్తారని తెలిపారు. నియోజకవర్గంలో ప్రజలు విశేషంగా దర్శించే సమ్మక్క-సారలమ్మ మినీ మేడారం జాతర కొండాకోనా పరవశించేలా సంభరాలు జరుగనున్నాయని తెలిపారు.నాగార్జున సాగర్ నియోజకవర్గానికి కకుంభమేళాగా పేరుగాంచిన ఈ జాతర ప్రతి రెండేళ్లకు ఒకసారి చాలా ఘనంగా జరుగుతోందని తెలిపారు.ఈ జాతరకు నల్గొండ, గుంటూరు, పల్నాడు జిల్లాలనుంచి భక్తులు అధికసంఖ్యలో రానున్నారు.పవిత్రమైన కృష్ణానది ఒడ్డున పొట్టిచేలిమ వద్ద సమ్మక్క, సారక్క, నాగులమ్మ దేవతలకు ఘనంగా జాతర నిర్వహిస్తునామని తెలిపారు. భక్తులు వన దేవతలకు పసువు, కుంకుమ, లతో బెల్లం, వడి బియ్యం సమర్పించి భక్తులు మొక్కులు చెల్లించు కుంటారు. ఇలా చేయడం వల్ల బాధలు పోయి సుఖ సంతోషాలతో వర్ధిల్లు తారని భక్తులు కోరిన కోరికలు నెరవేరుతాయని, సంతానం లేనివారికి సంతానం కలుగు తుందని భక్తుల నమ్మకం.అందుకే వానదేవతలకు భక్తి శ్రద్ధలతో పూజలు నిర్వహిస్తారు.ఈ జాతర ను ఆర్గనైజర్ గుంజా కృష్ణం రాజు, దేవాలయం అధ్యక్షులు నాగపురి లక్ష్మి రామస్వామి, బోర్డు ఆఫ్ ట్రస్ట్ నాగపురి వెంకట పతి, కమిటీ సభ్యులు వెంకట్ పతిరాజు, శన్ముక సాయి, సంభశివ, ప్రియ దర్శిని, విజయ, లహరి,నమిత, మహా లక్ష్మి వారి ఆధ్వర్యంలో ఘనంగా ఉత్సావాలు జరుగనున్నాయి.



ఎమ్మెల్యే వేముల వీరేశం పూజలు

నవతెలంగాణ-చిట్యాలటౌన్

మండలంలోని ఎలికట్టే గ్రామంలో సోమవారం నూతనంగా ప్రతిష్టాపన చేసిన ముత్యాలమ్మ తల్లి గుడిలో ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మెన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు.



వైష్ణవి, అస్మితల ఆత్మహత్యలపై సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలి

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

సూర్యాపేట జిల్లా ఇమాంపేట ఎస్సీ బాలికల గురుకుల పాఠశాలలో ఇంటర్ 2 ఇయర్ చదువుతున్న వైష్ణవి, 10 వ తరగతి చదువుతున్న అస్మిత ల వరుస ఆత్మహత్య లపై అనేక అనుమానాలు వ్యక్తం అవుతున్నాయని సిట్టింగ్ జడ్జితో విచారణ జరిపించాలని పీడీఎస్‌యూ రాష్ట్ర ఉపాధ్యక్షులు పోలేబోయిన కిరణ్ అన్నారు. సోమవారం పాఠశాల ఎదుట ధర్నా నిర్వహించి విలేకరులతో మాట్లాడారు.పాఠశాలలో గతంలో భోజనంలో పురుగుల వస్తున్నాయి నాణ్యత లేదని ప్రశ్నించిన విద్యార్థుల ను టార్గెట్ చేయడం వల్లనే ఆత్మహత్యలు చేసుకున్నట్టుగా అనుమానాలు వస్తున్నాయన్నారు.మృతుల కుటుంబాలకు ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘాల నాయకులు, విద్యార్థి తల్లిదండ్రులు ,తదితరులు పాల్గొన్నారు.

పేద ప్రజల గుండెల్లో నిలిచిన వ్యక్తి మందడి నరసింహారెడ్డి

•సీపీఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి

నవతెలంగాణ-చండూరు



పేద ప్రజలకు అను నిత్యం అండగా ఉంటూ, వారి గుండెల్లో చిరస్థాయిగా నిలి చిన వ్యక్తి, అమరుడు మందడి నరసింహారెడ్డి అని సిపిఐ జాతీయ సమితి సభ్యులు, మాజీ ఎమ్మెల్యే పల్లా వెంకట్ రెడ్డి అన్నారు. సోమవారం మందడి నరసింహారెడ్డి ప్రథమ వర్ధంతి ని పురస్కరించుకొని మండల కేంద్రంలోని గుండ్రపల్లి కూడలిలో ఉన్న నర్సింహారెడ్డి స్మారక స్థూపానికి, ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చండూర్ నుండి పుల్లెంల వరకు బైక్ ర్యాలీగా వెళ్లి పుల్లెంల గ్రామంలో మందడి నరసింహారెడ్డి విగ్రహానికి పల్లా వెంకట్ రెడ్డి పార్టీ నాయకులతో కలిసి నివాళులు అర్పించారు. అనంతరం ఏర్పాటు చేసిన ప్రథమ వర్ధంతి సంతాప సభలో పల్లా వెంకట్ రెడ్డి మాట్లాడుతూ పార్టీ నిర్మాణంలో కీలక పాత్ర పోషించిన గొప్ప నాయకుడు అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ సీనియర్ నాయకులు ఉజ్జిని రత్నాకర్ రావు, నల్గొండ జిల్లా కార్యదర్శి నెల్లికంటి సత్యం, జిల్లా కార్యవర్గ సభ్యులు నలపరాజు రామలింగయ్య,ఆర్ అంజా చారి, తిరుపారి వెంకటేశ్వర్లు, బొల్గూరి నరసింహ, గురుజ రామచంద్రం, బచ్చనాగోని గాలయ్య,కురిమిద్దె శ్రీనివాస్, గిరి రామ, చండూరు మండల కార్యదర్శి నలపరాజు సతీష్ కుమార్, బొడ్డు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

ఇష్టా రీతిలో రోడ్డు వెడల్పు పనులు

• కలెక్టర్‌కు ఫిర్యాదు చేసిన మున్సిపల్ చైర్మెన్

నవతెలంగాణ-మిర్యాలగూడ



మిర్యాలగూడ పట్టణంలో జరుగుతున్న నేషనల్ హైవే రోడ్డు విస్తరణ పనులు క్రమ పద్ధతిలో కాకుండా ఇష్టా రీతిలో చేస్తున్నారని మున్సిపల్ చైర్మెన్ తిరునగర్ భార్గవ్ ఆరోపించారు సోమవారం జిల్లా కలెక్టర్‌కు రోడ్డు పనుల పై ఫిర్యాదు చేశారు. రోడ్డు వెడల్పు భాగంగా జరుగుతున్న పనుల్లో వాటర్ పైప్ లైన్ల మీద కరెంటు స్తంభాలు పెడుతున్నారని, ఎంత వెడల్పు చేస్తున్నారని విషయం ప్రజా ప్రతినిధులకు అధికారులకు చెప్పడం లేదని ఫిర్యాదులో పేర్కొన్నారు. ఒక్కొక్క చోట ఒక్కొక్క రకంగా కాలువలు నిర్మిస్తున్నారని దీనిపై తనిఖీలు నిర్వహించి పనులు సక్రమంగా జరిగేలా చూడాలని కలెక్టర్‌ను కోరారు.



ఇబ్బందుల్లో విద్యార్థులు

నవతెలంగాణ-మిర్యాలగూడ

గత కొంతకాలంగా హాస్టల్ విద్యార్థులకు మేస్ చార్జీలు విడుదల చేయకపోవడంతో విద్యార్థులు చాలీచాలని భోజనంతో కడుపు నింపుకుంటున్నారని బీసీ యువజన సంఘం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ తిరుమలగిరి అశోక్ అన్నారు. సోమవారం స్థానికంగా యువజన సంఘం సమావేశంలో ఆయన మాట్లాడారు. నూతనంగా ఏర్పడ్డ ప్రభుత్వమైన పేద విద్యార్థుల పక్షాన ఆలోచన చేసి గత పెండింగ్ బకాయిలను విడుదల చేసి పెరిగిన ధరల ప్రకారం విద్యార్థులకు మిస్ చార్జీలు పెంచాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పెండింగ్ ఫీజు బకాయిలను,మేస్ చార్జీలను తక్షణమే విడుదల చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోలగాని వెంకటేష్ గౌడ్, ఆర్లపూడి శ్రీనివాస్, చిలకల మురళి యాదవ్, రాయించు నరసింహ, నరేష్, గంగాధర్, రాము గౌడ్ , శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

గంజాయి అక్రమ రవాణాపై ఉక్కుపాదం

• ట్రాఫిక్ సమస్యలపై ప్రత్యేక దృష్టి •ఎస్పీ రాహుల్ హెగ్డే

నవతెలంగాణు-గరిడేపల్లి



జిల్లాలో గంజాయి అక్రమ రవాణాపై ప్రత్యేక నిఘా పెట్టినట్లు సూర్యాపేట జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే తెలిపారు. గరిడేపల్లి పోలీస్ స్టేషన్లో సోమవారం రాత్రి ఆయన విలేకరులతో మాట్లాడుతూ జిల్లాకు ఆంధ్ర సరిహద్దు ఉండటంతో గంజాయి అక్రమ రవాణా జరిగే అవకాశాలు ఏర్పడ్డాయని తెలిపారు. దీంతో జిల్లా సరిహద్దు ప్రాంతాల్లో ప్రత్యేక నిఘా పెట్టి గంజాయి అక్రమ రవాణా నివారించేందుకు కృషి చేస్తున్నట్లు తెలిపారు. నిఘా పెరగటం, కేసులు నమోదు చేస్తుండటంతో కొంతమేరకు ఇటీవల గంజాయి చాయలు తగ్గినట్లు తెలిపారు. జిల్లా వ్యాప్తంగా ట్రాఫిక్ సమస్యలను గుర్తించి ట్రాఫిక్ నియంత్రణకోసం అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలపారు. మండల కేంద్రాల్లో, చిన్న గ్రామాల నుంచి ఇటివల హైవేలు పెరిగాయని, దీంతో అవగాహన లోపంతో రోడ్డు ప్రమాదాలు జరిగి అనేకమంది ప్రాణాలు పోగొట్టుకున్నారని తెలిపారు. కొత్తగా హైవేలు నిర్మించిన ప్రాంతాల్లోని మండల కేంద్రాలు, గ్రామాలలో ప్రమాదాలు జరిగే అవకాశాలున్న ప్రాంతాలను గుర్తించి వాటిని నివారించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. హైవేల పక్కన ఉన్న ప్లాట్ ఫామ్ పై ఎలాంటి నిర్మాణాలు లేకుండా ప్రజలు, వ్యాపారస్తులు సహకరించాలన్నారు. ఆర్టీసీ బస్టాండ్లు ఉండి అక్కడ బస్సులు నిలిపే అవకాశం ఉన్న వాటిని గుర్తించి బస్సులను అక్కడ నిలిపేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆర్టీసి అధికారులను కోరనున్నట్లు తెలిపారు.ఇటీవల అక్కడక్కడ దొంగతనాలు జరుగుతున్నాయని, వాటిని నిరోధించేందుకు రాత్రిపూట పెట్రోలింగ్ పెంచనున్నట్లు తెలిపారు. రాత్రిపూట గస్తీ తిరిగే మోటారు సైకిల్‌కు సైరన్లు ఉండేవిధంగా చూస్తామని తెలిపారు. గ్రామాల్లో అపరిచిత.. వ్యక్తులు, కొత్త వ్యక్తులు సంచరించినట్లయితే వెంటనే పోలీసులకు సమాచారం ప్రజలు అందించాలని కోరారు. ప్రతి గ్రామంలో, మండల కేంద్రాలలో సిసి కెమెరాలు ఏర్పాటు చేయటంపై ప్రత్యేక దృష్టి పెట్టినట్లు తెలిపారు. సిసి కెమెరాలు లేనిచోట, పనిచేయని చోట కొత్త వాటిని ఏర్పాటు చేసేందుకు స్థానిక పోలీసు అధికారులు అవసరమైన చర్యలు చేపట్టాలని ఆయన ఆదేశించారు.ఈ సమావేశంలో హుజుర్ నగర్ సిఐ చరమందరాజు, గరిడేపల్లి, నేరేడుచర్ల ఎస్ఐ. లు ఈట సైదులు, రవీందర్ నాయక్, ఏఎస్ఐ రాములు నాయక్ పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అప్రకటిత కరెంటు కోతలు నివారించాలి

నవతెలంగాణ-గుండాల

మండలంలో అప్రకటిత కరెంటు కోతలు నివారించి వ్యవసాయానికి నాణ్యమైన కోతలు లేని కరెంటు ఇవ్వాలని సీపీఐ(ఎం) మండల కార్యదర్శి మద్దెపురం రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుండాల మండలంలో ఒక పక్క భూగర్భ జలాలు అడుగంటి మరోపక్క సాంకేతిక కారణాల వల్ల గత వారం రోజులుగా గంటల తరబడిగా కరెంటు సరిగా రావడం లేదని తెలిపారు. విద్యుత్ శాఖ సిబ్బంది వినియోగదారులకు జవాబుదారీగా పని చేయాలని అన్నారు. చిరు పొట్ట దశలో ఉన్న యాసంగి వరి పంట పొలాలు ఎండి రైతులు నష్టపోయే ప్రమాదం ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. మోత్కూర్ మండలం బుజిలాపురం విద్యుత్ ఉప కేంద్రం నుండి గుండాల మండలానికి వచ్చే లైనులో ఉన్న దీర్ఘకాలిక లోపాల సమస్యలను పరిష్కరించాలని జిల్లా ఉన్నతాధికారులను కోరారు. అప్రకటిత కరెంటు కోతలు రాష్ట్ర ప్రభుత్వాన్ని అప్రతిష్ట పాలు చేసే విధంగా ఉన్నాయని అన్నారు. లోపాలు లేని నాణ్యమైన కోతలు లేని కరెంటు ఇవ్వకపోతే మండల వ్యాప్తంగా అన్ని సబ్ స్టేషన్ల ముందు రైతులతో ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు.

ఎస్సై ,ఎంపీడీవోలకు సన్మానం

నవతెలంగాణ-నూతనకల్



నూతనంగా ఎస్సైగా జె. సైదులు ఎంపీడీవోగా పి.సునీత ఇటీవల బాధ్యతలు స్వీకరించారు సోమవారం ఎంపీపీ భూ రెడ్డి కళావతి సంజీవరెడ్డి ఎర్రపాడు ఎంపీటీసీ గాడిదల రజిత లింగరాజు యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి వేర్వేరుగా శాలువాలతో ఘన సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో పి ఆర్ ఏ ఈ లావణ్య అనిల్ మోజేషు నాగరాజు లింగన్న శరత్ సతీష్ అశోక్ రమేష్ తదితరులు పాల్గొన్నారు

అర్హులైన వృత్తుల వారు

పీఎం విశ్వకర్మ పథకానికి దరఖాస్తు చేసుకోవాలి

- జిల్లా వ్యాప్తంగా 11 వేల దరఖాస్తులు
- టెక్స్‌టైల్స్ కు అవకాశం ఉన్నందున నేత కార్మికులు దృష్టి సారించవచ్చు
- కలెక్టర్ హరిచందన దాసరి



నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం కింద అర్హులైన వృత్తుల వారందరు నమోదు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి అన్నారు. సోమవారం జిల్లా కలెక్టర్‌లోని ఉదయాదిత్య భవన్ లో ప్రధాన మంత్రి విశ్వకర్మ పథకం పై జిల్లా పరిశ్రమల శాఖ నిర్వహించిన ఒక రోజు సెమినార్,అవగాహన సదస్సుకు ఆమె ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు.ఈ పథకం ఉపయోగకరమైనదని, ముఖ్యంగా కులవృత్తి చేసుకునే వారికి ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. ఈ పథకం కింద కేవలం 5 శాతం తక్కువ వడ్డీకి రుణం పొందవచ్చని, సబ్సిడీ సైతం ఉంటుందని, వివిధ వృత్తులు చేసుకునే వారికి శిక్షణ ఇవ్వడం, మార్కెటింగ్ తో పాటు, నైపుణ్యాలను అభివృద్ధి చేసుకునేందుకు చక్కగా ఉపయోగపడుతుందని తెలిపారు. ఇదివరకే కులవృత్తి చేసుకునేవారు వారి వృత్తిలో నిరంతరం కొనసాగడమే కాకుండా వారి నైపుణ్యాలను ఇంకా పెంపొందించు కోవచ్చని అన్నారు. ఇప్పటివరకు ఈ పథకం కింద జిల్లాలో సుమారు 11,000 మంది నమోదు చేసుకున్నారని, జిల్లా, మండలం, గ్రామీణ స్థాయిలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకం కింద యూనిట్లను ఏర్పాటు చేసుకోవచ్చన్నారు. నల్గొండ జిల్లాలో టెక్స్ టైల్ కు మంచి అవకాశం ఉన్నందున దానిపై నేత కార్మికులు దృష్టి సారించవచ్చని అన్నారు. మొదటిసారి లక్ష రూపాయల వరకుఎలాంటి గ్యారెంటీ లేకుండా రుణం పొందవచ్చని,తీసుకున్న రుణాన్ని సక్రమంగా చెల్లిస్తే తిరిగి ఎక్కువ మొత్తంలో రుణం తీసుకొనే అవకాశం ఉందని, అందువల్ల అర్హులైన వృత్తుల వారందరూ ఈ పథకం కింద నమోదు చేసుకోవాలని కోరారు. ముఖ్యంగా మహిళ ఔత్సాహిక పారిశ్రామికవేత్తలు ముందుకు వచ్చి నమోదు చేసుకోవాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిశ్రమల మేనేజర్ కోటేశ్వరరావు, ఎం ఎస్ ఎం ఈ కో-ఆర్డినేటర్ నవీన్ ,మెప్మా పీడీ కరుణాకర్, మహిళాశిశు సంక్షేమ అధికారిని సక్కుబాయి, 18 కులవృత్తుల సంఘాల అధ్యక్షులు, తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల్లో కీలకపాత్ర సెక్టారల్ అధికారులదే

కలెక్టర్ హరిచందన దాసరి

ఎన్నికలలో కీలకపాత్ర సెక్టోరల్ అధికారులదే అని జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి హరి చందన దాసరి అన్నారు. సోమవారం ఆమె జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఉన్న ఉదయాదిత్య భవన్లో పార్లమెంట్ ఎన్నికల దృష్ట్యా నియమించబడిన సెక్టోరల్ అధికారులకు నిర్వహించిన శిక్షణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సెక్టోరల్ అధికారులు తక్షణమే వారికి కేటాయించిన సెక్టార్ల పరిధి లోకి వచ్చే అన్ని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాలలో ఉన్న కనీస సౌకర్యాలను పరిశీలించి నివేదిక సమర్పించాలని సూచించారు. సెక్టోరల్ అధికారులు నిర్వహించే విధులపై అవగాహన కల్పించే నిమిత్తం శిక్షణ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని ఇకపై నిరంతరం సెక్టోరల్ అధికారులతో సమీక్షించి ఎన్నికలను సక్రమంగా నిర్వహించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓలు రవి, దామోదర్ రావు ,శ్రీరాములు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలి

- ఎపిక్ కార్డులు పంపిణీ చేయండి
- రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశాలు నిర్వహించాలి-రాష్ట్ర ముఖ్య ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-సూర్యాపేట కలెక్టరేట్

ఎన్నికల సిబ్బందికి శిక్షణ ఇవ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్ రాజ్ అన్నారు. ఇతర ఉన్నతాధికారులతో కలసి హైదరాబాద్ కార్యాలయం నుంచి సోమవారం జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు..ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజక వర్గాల వారీగా పోలింగ్ కేంద్రాల వివరాలు అలాగే బిఎల్వో లు ఎప్పటికప్పుడు ఓటరు నమోదు పరిశీలించాలని అధికారులను ఆదేశించారు. నియోజక వర్గాల వారీగా పెండింగ్ లో ఉన్న 6,7,8 ఫారాలను పూర్తి చేయాలన్నారు. థర్డ్ జెండర్, మహిళలు, 18-19 ఏళ్ల ఓటర్ల నమోదు ప్రక్రియ పారదర్శకంగా ఉండాలని అన్నారు. ప్రతి వారం పొలిటికల్ పార్టీ సమావేశాలను ఏర్పాటు చేయాలని సూచించారు. స్వీప్ కార్యక్రమాలకు ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు. ఓటర్ల జాబితాలోని డూప్లికేట్ ఓటర్లను తొలగించాలని అలాగే ప్రతి రోజు ఓటర్ల జాబితాపై రిపోర్ట్ పొందుపరచాలని సూచించారు.అనంతరం జిల్లా కలెక్టర్ ఎస్. వెంకట్రావ్ మాట్లాడుతూ మాట్లాడుతూ జిల్లాలో ఎపిక్ కార్డులు 120436 అప్ లోడ్ కాగా ఇప్పటివరకు 120301 కార్డులు పంపిణీ జరుగుతున్నదని, ఎన్నికల నిర్వహణ ఏర్పాటుకు సిబ్బందిని సిద్ధం చేస్తున్నామని అలాగే తుది జాబితా తర్వాత వచ్చిన ఫామ్ 6,7,8 లు మొత్తం 20980 అందాయని త్వరగా పరిశీలన చేస్తున్నామని తెలిపారు. స్వీప్ కార్యక్రమాల పై ప్రణాళికలు సిద్ధం చేయనున్నట్లు



అలాగే సిబ్బందికి శిక్షణా కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఏ. వెంకట్ రెడ్డి, ఆర్.డి.ఓ లు కోదాడ సూర్యనారాయణ, సూర్యాపేట కృష్ణయ్య ఎన్నికల విభాగం పర్యవేక్షకులు శ్రీనివాస రాజు, ఆయా నియోజక వర్గాల తహశీల్దార్లు, డి.టి.లు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తా

నవ తెలంగాణ- తిరుమలగిరి

గ్రామ అభివృద్ధికి సంబంధించి గ్రామంలో నెలకొన్న సమస్యలను త్వరలోనే పరిష్కరిస్తానని తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేలు అన్నారు. మండలం తాటిపాముల గ్రామంలో సోమవారం కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. గ్రామ అభివృద్ధి గురించి, గ్రామంలో ఉన్న సమస్యలను తెలుసుకొని కావాల్సిన అవసరాలను అన్ని స్వయంగా రాసుకొని ఇట్టి సమస్యలను త్వరలోనే తీరుస్తానని హామీ ఇచ్చారు. అదేవిధంగా ఇరిగేషన్ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి స్వగ్రామం ఇదే నని వారిని తాటిపాముల గ్రామానికి త్వరలోనే తీసుకువస్తానని హామీ ఇవ్వడం కూడా జరిగింది.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఎల్సోజు నరేష్, గ్రామ శాఖ అధ్యక్షులు నాయిని కృష్ణ, చేరికల కమిటీ మండల చైర్మన్ ఏర్ర యాదగిరి, యూత్ కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాకి సజన్ కుమార్, మాజీ ఎంపిటిసి



పాలబిందెల లక్ష్మయ్య,మాజీ ఉపసర్పంచ్ అంజయ్య, నాయిని నరసయ్య, పులిమామిడి యాదగిరి, పొట్టి సురేష్ ,పొట్టి రమేష్, వార్డ్ మెంబర్లు చెవిటి కిష్టయ్య, బాకీ సామిల్ చెవిటి సైదులు, తాటిపాముల నరసింహ, కోల కిష్టయ్య, బందెల కన్నా యువజన నాయకులు జాషువా ,నరేష్ , దీనిని మహేష్ బర్ల నరేష్ , కుమార్ గోపి ,నవీన్, సుమన్, గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోండి

- మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఈ నెల 26న ఉదయం 9 గంటలకు.. నల్గొండ మహాత్మాగాంధీ యూనివర్సిటీ స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి నల్గొండ యువతకు పిలుపునిచ్చారు. తెలంగాణ ప్రభుత్వానికి చెందిన టాస్క్, తెలంగాణ ఫెసిలిటీ మేనేజ్ మెంట్ కౌన్సిల్ సహకారంతో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా పోస్టర్ ను సోమవారం బంజరాహిల్స్ లోని మంత్రుల నివాస సముదాయంలో ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతు నల్గొండలో ప్రతీ యువతీ, యువకుడికి ఉద్యోగ ఉపాధి కలిగించేలా కృషి చేస్తానని తెలిపారు. అందుకోసం ప్రతీరోజు వివిధ సంస్థలతో సమావేశాలు జరుపుతూ నిజమైన సంస్థల్ని గుర్తిస్తున్నామని, వాటిలో ఉన్న ఉద్యోగ ఖాళీలను గుర్తించి జాబ్ మేళాను నిర్వహిస్తున్నామని తెలిపారు. రాబోయే రోజుల్లో ఏర్పాటు చేయబోయే నల్గొండ స్కిల్ సెంటర్ ద్వారా ఒక్కో సెషన్ లో పదివేల మందికి ట్రైనింగ్ ఇచ్చి ఉద్యోగ కల్పన చేస్తామని మంత్రి కోమటిరెడ్డి ప్రకటించారు. ఈ కార్యక్రమంలో కోమటిరెడ్డి ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ సీఈఓ గోనారెడ్డి,టాస్క్ సీఈఓ శ్రీకాంత్ సిన్హా, సిఎఫ్ఎమ్సీ సీఈఓ సత్యనారాయణ, ప్లేస్ మెంట్ డైరెక్టర్ ప్రదీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



గ్రీన్‌గ్రోవ్ విద్యార్థుల ప్రతిభ

నవతెలంగాణ-చౌటుప్పల్

హైద్రాబాద్‌లో నిర్వహించిన శ్రీ రామానుజన్ ఒలంపియాడ్ టెస్ట్-2024లో రాష్ట్రస్థాయి సైన్స్, మ్యాథ్స్ పరీక్షలలో చౌటుప్పల్ పట్టణకేంద్రంలోని గ్రీన్‌గ్రోవ్ పాఠశాల విద్యార్థులు ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించారు. పదో తరగతికి చెందిన డి.ఆశితరెడ్డి మ్యాథ్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 6వ ర్యాంకు సాధించింది. 6వ తరగతికి చెందిన ఎం.సహస్ర సైన్స్ విభాగంలో రాష్ట్రస్థాయిలో 5వ ర్యాంకు సాధించింది. 3వ తరగతికి చెందిన ఆర్.నాగసాయిరిత్విక రాష్ట్రస్థాయిలో సైన్స్ విభాగంలో 4వ ర్యాంకు సాధించింది. పాఠశాలకు చెందిన 17 మంది విద్యార్థులు వివిధ ర్యాంకులలో ప్రతిభ కనబరిచారు. సోమవారం హైద్రాబాద్‌లోని రవీంద్రభారతిలో జరిగిన బహుమతి ప్రదానోత్సవంలో ర్యాంకులు సాధించిన విద్యార్థులకు ప్రముఖ రిటైర్డ్ ఐఏఎస్ అధికారి జయప్రకాశ్ నారాయణ బహుమతులు అందజేసి ప్రశంసించారు. చిన్నస్థాయిలోనే రాష్ట్రస్థాయి ర్యాంకులు సాధించిన గ్రీన్‌గ్రోవ్ విద్యార్థులను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఛైర్‌పర్సన్ బండి వీణఅనిల్‌కుమార్‌రెడ్డి, డైరెక్టర్ ఎస్.లక్ష్మీ, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

నాణ్యమైన వైద్య సేవలు అందించాలి

- శ్రీ శ్రీనివాస పిల్లల ఆసుపత్రి ప్రారంభించిన ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి

నవతెలంగాణ-భువనగిరి రూరల్

ఆస్పత్రి యాజమాన్యాలు పిల్లలకు నాణ్యమైన వైద్యసేవలు అందించాలని భువనగిరి శాసనసభ్యులు కుంభం అనిల్ కుమార్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలోని ఆజాద్ రోడ్‌లో శ్రీ శ్రీనివాస పిల్లల ఆసుపత్రిని ఆయన ప్రారంభించి మాట్లాడారు. ధనాపేక్ష కాకుండా మానవీయ కోణంలో వైద్య సేవలు అందించి పేరు ప్రఖ్యాతలు తెచ్చుకోవాలని అన్నారు. భువనగిరి పరిసర ప్రాంతాల వారికి బస్టాండ్ సమీపంలో అందరికీ అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రిని స్థాపించడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో ఆసుపత్రి యాజమాన్యం సభ్యులు తాడూరి సులోచన చంద్రయ్య తాడురి నరోత్తం(శేఖర్) వార్డు కౌన్సిలర్ వడిచర్ల లక్ష్మీకృష్ణ యాదవ్‌లతోపాటు వివిధ పార్టీలకు చెందిన నాయకులు స్వచ్ఛంద సంస్థల సభ్యులు పాల్గొన్నారు.



శ్రీమార్కండేశ్వర యువజన సంఘం నూతన కార్యవర్గం ఎన్నిక

నవతెలంగాణ-చండూరు

చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షతన, ఉభయదేవాలయాల కమిటి, ట్రస్ట్ కమిటి, మాస్టర్ వీవర్స్?? కమిటి, చేనేత కార్మిక సంఘం, మునుగోడు నియోజకవర్గ చండూరు పట్టణ పద్మశాలి యువజన సంఘాల ఆధ్వర్యంలో సోమవారం శ్రీ మార్కండేశ్వర యువజన సంఘం నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా గంజి గంగాధర్, గౌరవ సలహాదారులుగా తిరందాసు అంజనేయులు, గంజి భిక్షం, చిట్టిప్రోలు మహేష్, ఉపాధ్యక్షులుగా చిలువేరు చిరంజీవి, ప్రధాన కార్యదర్శిగా గంజి అశోక్ కుమార్, సహాయ కార్యదర్శిగా చెరిపల్లి అశోక్, కోశాధికారిగా చిలుకూరి మణికుమార్, సాంస్కృతిక కార్యదర్శి కలిమికొండ కిరణ్, క్రీడా కార్యదర్శిగా కర్నాటి రవి, ప్రచార కార్యదర్శిగా చెరుపల్లి సాయిరాం, కమిటి సభ్యులుగా సూరెపల్లి రాఘవేంద్ర, తిరందాసు భాస్కర్, బొల్ల శ్రీకాంత్‌లను ఎన్నుకున్నారు. ఈసందర్భంగా నూతన కార్యవర్గ అధ్యక్షులు మాట్లాడుతూ సేవా దృక్పథంతో కార్యక్రమాలు చేపడతామని, సాంస్కృతిక, క్రీడా కార్యక్రమాలు చేపడతామని అన్నారు. ఈ కార్యక్రమంలో చండూరు పట్టణ పద్మశాలి సంఘం అధ్యక్షులు గురం భిక్షమయ్య, గౌరవ అధ్యక్షులు పులిపాటి ప్రసన్న, గౌరవ సలహాదారులు కోడి గిరిబాబు, ఉపాధ్యక్షులు పున్న ధర్మేంధర్, కార్యదర్శి గంజి శ్రీను, ఉభయ దేవాలయాల చైర్మన్ రావిరాల నగేష్, మాస్టర్ వీవర్స్?? అధ్యక్షులు తిరందాసు అంజనేయులు, రాపోలు సత్తయ్య, రాపోలు వెంకటేశం, సంగెం భూపతి, రాపోలు ప్రభాకర్, రావిరాల రాజు, చెరుపల్లి వెంకన్న, సంగెపు శ్రీను పాల్గొన్నారు..

తిష్ట వేసిన పంచాయతీ కార్యదర్శుల బదిలీలు చేపట్టాలి

- సామాజిక కార్యకర్త నజీర్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఒకే గ్రామపంచాయతీలో ఎన్నో ఏళ్లుగా తిష్ట వేసి విధులు నిర్వహిస్తూన్నా గ్రామపంచాయతీ కార్యదర్శులకు వెంటనే బదిలీలు చేపట్టాలని సామాజిక కార్యకర్త నజీర్ డిమాండ్ చేశారు. సోమవారం నల్లగొండ జిల్లా కలెక్టర్ తో పాటు వివిధ జిల్లాల కలెక్టర్లకు, పంచాయతీరాజ్ శాఖ మంత్రి సీతక్క కు పోస్ట్ ద్వారా వినతి పత్రాన్ని పంపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 2015 వ సంవత్సరంలో జారీ చేసిన జీవో నెంబర్ 57 ప్రకారం పంచాయతీ కార్యదర్శులు సొంత మండలాల్లో ఉద్యోగ బాధ్యతలు నిర్వహించకూడదని ఉన్నప్పటికీ విధులు నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు.

బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పనిచేయాలి

- గ్రీవేన్స్ లోఫిర్యాదులను పరిశీలించిన అడిషనల్ ఎస్పీ రాములు నాయక్



నవతెలంగాణ-నల్లగొండటౌన్

బాధితులకు సత్వర న్యాయం జరిగే విధంగా పోలీస్‌లు పనిచేయాలని అడిషనల్ ఎస్పీ రాములు నాయక్ అన్నారు. ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్‌డేలో బాగంగా సోమవారం జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన దాదాపు 30 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి తమ సమస్యలను తెలుసుకొని సంబంధిత అధికారులతో ఫోన్ లో మాట్లాడి పూర్తి వివరాలు సమర్పించాలని ఆదేశించారు. వచ్చిన పిర్యాదులు భూ సమస్యలు, భార్య భర్తల మధ్య విభేదాలు, ఫైనాన్స్ సమస్యల పైన పిర్యాదులు రావడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. పోలీస్ స్టేషన్ కి వచ్చిన ఫిర్యాదుదారులతో మర్యాదగా మాట్లాడి వినతులు స్వీకరించి సంబంధిత ఫిర్యాదులపై క్షేత్ర స్థాయిలో పరిశీలించి వేగంగా స్పందించి బాధితులకు న్యాయం జరిగే విధంగా చూడాలని, ఫిర్యాదుదారునికి భరోసా, నమ్మకం కలిగించాలని అన్నారు. ఎవరైనా చట్టవ్యతిరకమైన చర్యలు చేస్తూ శాంతి భద్రతలకు భంగం కలిగించే వారి పట్ల కఠినంగా వ్యవహరించాలని అన్నారు.బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

విద్యార్థులు ఉన్నతంగా ఎదగాలి

నవతెలంగాణ -నల్గొండ కలెక్టరేట్



విద్యార్థులు క్రమశిక్షణతో కూడిన విద్యనభ్యసించి ఉన్నతంగా ఎదగాలని విశ్వదీప్ విద్యాపీట్ హై స్కూల్ ప్రిన్సిపాల్ ముప్పాల ఆంటోని అన్నారు. సోమవారం పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రిన్సిపాల్ బహుమతులను ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. విద్యార్థులను ఉన్నతంగా తీర్చిదిద్దేది చదివు ఒకటేనని ఉన్నతంగా చదివినప్పుడు మాత్రమే జీవితంలో స్థిరపడటమే కాకుండా, పలువురికి ఆదర్శంగా నిలుస్తారని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు ఆంటోనీ రెడ్డి, అలీ, తవేరా, సురేష్, పాఠశాల విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రతి ఇంటి నుంచి ఒకరు రక్తదాతలు కావాలి : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మిర్యాలగూడ



ప్రతి ఇంటి నుంచి ఒకరు రక్తదాతలు కావాలని ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి అన్నారు. ఛత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా సోమవారం వేదశ్రీ ఆయుష్మాన్ భవ ఫౌండేషన్ నాయకులు చిలక విజయ్ కుమార్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం ఏరియా ఆసుపత్రిలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గర్భిణీ స్త్రీలు, డయాలసిస్ పేషెంట్లను దృష్టిలో పెట్టుకొని కుల మత ప్రాంతీయ పార్టీల కు అతీతంగా ప్రతి ఇంటికి ఒక రక్తదాత తయారు కావాలని కోరారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు స్కైలాబ్ నాయక్, వేణుగోపాల్ రెడ్డి, అర్జున్ కాంగ్రెస్ నాయకులు చక్రి,దినేష్,కొత్తపల్లి సైదులు, మునీర్,చింటు, ఇమ్రాన్ ,ఎస్ కే జాను, వేణు మేధా ఫౌండేషన్, నాగరాజు ,కే మధు అనిల్, గణేష్,వి. మధు, పి. నాగరాజు పాల్గొన్నారు.

IN THE COURT OF THE ADDL DISTRICT JUDGE CUM SPL SESSIONS COURT FOR TRAIL OF ATROCITIES OFFENCES OF SC/ST CASES AT NALGONDA

EA No 66 OF 2023
IN
EP No 1059 of 2018
IN
OS No 39 OF 2013

Between: -
Anthati Papaiah ....Petitioner/DHR
And
Vuppunuthala Mallaiah ....Respondent/JDR

NOTICE TO RESPONDENT/JDR

To
Vuppunuthala Mallaiah S/o Saidulu ,Age: 51 Years, Occ: Employee, R/o H No 6-3-736, Gandhi Nagar, Nalgonda Town and Mandal of Nalgonda District.

Take notice that the above named Petitioner/DHR has filed Restoration Petition in Execution Petition against you Respondent/JDR in the above said court for recovery of money. The above said case is posted for your appearance on 23-02-2024 at 10-30 AM in the said court. You may appear through an Advocate or by directly on the said date in the said court. If you fail to appear, the matter will be decided in your absence and set exparte.

(By Orders of the Hon'ble Court)
Sd/-
GATTU KRISHNA REDDY
ADVOCATE,NALGONDA
Email ID: gkreddyadv@gmail.com
Cell No 9396610236.
Place: Nalgonda,
Date: 23-01-2024.

NAME CHANGE

నాయొక్క పాస్‌పోర్టులో నాపేరు MAHMAD MAHAMOOD తప్పుగా ఉన్నది. నాయొక్క ఆధార్‌కార్డులో నాపేరు MOHAMMED MOHAMMED ఉన్నది. కావున పాస్‌పోర్టులో MOHAMMED MOHAMMED గా మార్చగలరు.



కబ్జా కోరల్లో సోమవారం, బూర్గుల తండా గ్రామాల పెద్ద చెరువు

- కాపాడాలని కలెక్టర్ కు గ్రామస్తుల వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

మండలంలోని ఉమ్మడి గ్రామాలుగా ఉన్న సోమవారం, బూర్గుల తండా పరిధిలోని ఉన్న పెద్ద చెరువు కబ్జాకు గురవుతోందని , భూమిని కాపాడాలని కోరుతూ ఆయా గ్రాస్తులు కలెక్టర్‌కు వినతి పత్రం అందజేశారు. పెద్దచెరువుసర్వే నెంబర్ 348లో గల చెరువు మొత్తం విస్తీర్ణం 82 ఎకరాలు 20 గుంటలు. అయితే కొంతమంది వ్యక్తులు చెరువు భూమిని కబ్జా చేసే ప్రయత్నం నెలకొన్నదని పేర్కొన్నారు. గతంలో 2011 సంవత్సరంలో ఉన్నతాధికారులకు ఉమ్మడి గ్రామ సర్పంచ్, ఎంపీటీసీ, మిగతా నాయకులు చెరువు కబ్జా గురవుతుందని ఫిర్యాదు ఇవ్వడంతో అప్పట్లో అధికారులు రావడం కబ్జా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని కోరారు.

కలుషిత పరిశ్రమలు మాకొద్దు

నవతెలంగాణ -నేరేడుచర్ల



పచ్చని పంట పొలాలు గిరిజనులు నివసించే ప్రాంతాలలో వాతావరణ కలుషితం చేసే పరిశ్రమలకు అనుమతులు ఇవ్వద్దని బూర్గుల తండా గ్రామస్తులు సోమవారం కలెక్టర్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మండలకేంద్రంలో వారు మాట్లాడుతూ మండలంలోని గిరిజన ఆవాస ప్రాంతమైన బూర్గుల తండాలో పంట పొలాలను తాగునీటిని కలుషితం చేసే రైస్ మిల్లులకు అనుమతులు ఇవ్వొద్దని కోరారు.. వినతిపత్రం అందిజేసిన వారిలో నాగు నాయక్, ముజ్జియా, రామ్ లా, గోవింద్, దేవుజా తదితరులు ఉన్నారు.

ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు సస్పెన్షన్

నవతెలంగాణ-మిర్యాలగూడ

మిర్యాలగూడ ట్రాన్స్‌కో డీఈ వెంకటేశ్వర్లు సస్పెండ్ చేస్తూ ట్రాన్స్కో సీఎండి సోమవారం ఉత్తర్వులు జారీ చేసినట్లు సమాచారం. ఇటీవల త్రిపురారం మండలంలో ట్రాన్స్‌ఫార్మర్ మరమ్మతులు చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు సరఫరా జరిగి ఇద్దరు వ్యక్తులకు తీవ్ర గాయాలయ్యాయి. ఎల్‌సి తీసుకోవడంలో నిర్లక్ష్యం చేయడం, వ్యవసాయానికి నిరంతరం విద్యుత్ సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వహించినందుకు గాను సస్పెండ్ చేసినట్లు తెలిసింది. త్రిపురారం మండలం సబ్ స్టేషన్ వద్ద రైతులు వ్యవసాయానికి విద్యుత్ సరఫరా సరిగా కావడంలేదని, నిరంతరం విద్యుత్ సరఫరా చేయాలని రెండు రోజులపాటు పెద్ద ఎత్తున ధర్నా చేయడంతో ఆ విషయం సీఎండి దృష్టికి వెళ్లింది. ఈ విషయంపై సీరియస్ అయిన ఉన్నతాధికారులు సమగ్ర వివరాలను తెప్పించుకొని విచారణ జరిపి సస్పెండ్ చేసినట్లు సమాచారం.కాగా నల్గొండ జిల్లా ఎస్పీ కూడా షోకాజుల నోటీసులు జారీ చేసినట్లు సమాచారం. ఈ విషయంపై డిఈ వెంకటేశ్వరను వివరణ కోరెందుకు ఫోన్లో సంప్రదించగా స్పందించలేదు. కింది స్థాయి అధికారులు సిబ్బంది మాత్రం అంత చిన్న తప్పుకు సస్పెండ్ చేయాలని బదిలీ అయి ఉండవచ్చని పేర్కొంటున్నారు.

ఎంజీయూకు ప్రధానమంత్రి ఉచ్ఛత శిక్ష అభియాన్ పథకం కింద 20 కోట్ల గ్రాంట్

- ఉపకులపతి అచార్య గోపాల్ రెడ్డి

నవతెలంగాణ-నార్కట్‌పల్లి

కేంద్ర ప్రభుత్వ విద్యాశాఖ రాష్ట్ర విశ్వవిద్యాలయ అభివృద్ధి కోసం రూపొందించిన ప్రధానమంత్రి ఉచ్ఛత శిక్ష అభియాన్ పథకం కింద మహాత్మా గాంధీ యూనివర్సిటీకి 20 కోట్లు మంజూరైనట్లు విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆశ్చర్య గోపాల్ రెడ్డి సోమవారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఈ నిధులను బాలికల హాస్టల్స్ నిర్మాణం, అధునాతన లేబరేటరీలు, విద్యార్థుల నైపుణ్య అభివృద్ధి కోసం వినియోగించనున్నట్లు తెలిపారు. ఈ పథకాన్ని భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మంగళవారం ఉదయం 11 గంటలకు ఆన్లైన్ ద్వారా ప్రారంభించనున్నారు. పథకం ఉద్దేశాలను విశ్వవిద్యాలయ అధికారులకు సూచించనున్నట్లు పేర్కొన్నారు.

మన ఊరు- మనబడి పనులు పూర్తి చేయాలి

నవతెలంగాణ-తిరుమలగిరి

మన ఊరు మనబడి పనులను త్వరగా పూర్తిచేసే ప్రభుత్వ పాఠశాలలను కాపాడాలని తొండ గ్రామ అభ్యుదయ కమిటీ సభ్యులు ప్రభుత్వాన్ని కోరారు. సోమవారం తిరుమలగిరి మండలంలోని తొండ గ్రామ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో అభ్యుదయ కమిటీ సభ్యులు మన ఊరి మనబడి పనులు పరిశీలించి మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేయాలనే సంకల్పంతో మన ఊరు మనబడి అనే కార్యక్రమాన్ని తీసుకొని రాగా తొండ గ్రామ బీసీ కాలనీ ప్రాథమిక పాఠశాలలో కాంట్రాక్టర్ అలసత్వంతో ఎక్కడి పనులు అక్కడ ఆగిపోయి పాఠశాల విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారని, కొంతమంది విద్యార్థులు పాఠశాలలో ప్రవేశం పొంది మధ్యలోనే వెళ్లిపోయారన్నారు. ఇప్పటికైనా కాంట్రాక్టర్ పై చర్య తీసుకొని పనులు తొందరగా పూర్తి చేసి పాఠశాలను బలోపేతం చేస్తూ విద్యార్థులకు ఇబ్బంది లేకుండా చూడాలన్నారు. నీరటి ప్రవీణ్, వెల్మకొండ యాదగిరి,ఎల్గంల బాలరాజు,పోతరాజు ముత్తయ్య, కనుకు కృష్ణయ్య, వెంకన్న లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

చెరువును కాపాడాలని కలెక్టర్‌కు వినతి

నవతెలంగాణ-నేరేడుచర్ల

నేరేడుచర్ల మండలంలోని పెంచికల్ దిన్న గ్రామ ఊర చెరువు అన్యాక్రాంతం అవుతుందని నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ యస్సీ.సెల్ అధ్యక్షులు భార్గవ సైదులు సోమవారం నాడు కలెక్టర్ వెంకట్రావు వినతిపత్రం అందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెంచికల్ దిన్న గ్రామంలో 150 ఎకరాలు ఉన్న ఊరచెరువు చుట్టు ప్రక్కల పొలాలా వారు (వ్యవసాయ దారులు) అట్టి భూమిని తరచు కలుపుతు కబ్జా కు పాలుపడుతున్నారని ఆయన అన్నారు. ఆ ఊర చెరువు క్రింద దాదాపుగా 170 ఎకరాలు సాగు భూములు ఉన్నాయని ఆ భూముల యొక్క సన్న చిన్న కారు రైతుల వ్యవసాయం ఆ ఊర చెరువు పై ఆదారపడి ఉన్నారని ఆ చెరువు యొక్క నీటి ప్రవాహమే వారి వ్యవసాయనికి వారి జీవనాదారన్నారు. కబ్జాదారుల నుండి ఆ ఊర చెరువును కాపాడి రెవెన్యూ రికార్డుల ప్రకారం వాస్తవ భూమిని మరియు గ్రామంలోని రైతులను కాపాడవలెనని ఆయన జిల్లా కలెక్టర్ ని కోరారు. ఇట్టి కార్యక్రమంలో సుంకర వెంకటేశ్వరరావు, సిరికొండ కృష్ణ , నాయిని సైదులు , సిద్దపంగ సైదులు , సిద్దపంగ శ్రీను , కందుల వెంకటేశ్వర్లు , తదితరులు పాల్గొన్నారు.

శాశ్వత యోగ ధ్యాన భవనం కోసం మంత్రికి వినతి

నవతెలంగాణ-నకిరేకల్

నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో శాశ్వత యోగ ధ్యాన భవనం ఏర్పాటు చేయాలని కోరుతూ పత్రీజీ యోగ ధ్యాన మండలి అధ్యక్షులు పైల్ల శశిధర్ రెడ్డి రోడ్లు భవనాలు శాఖామంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, నకిరేకల్ ఎమ్మెల్యే వేముల వీరేశం కలిసి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పత్రీజీ యోగ ధ్యానమండలి ఆధ్వర్యంలో సుమారు వందమందితో యోగా ధ్యానం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు శాశ్వత భవనం లేకపోవడం వల్ల అనేకమంది అభ్యాసకులు, ఆరోగ్య అభిలాషులు హాజరు కాలేకపోతున్నారని వినతిపత్రంలో పేర్కొన్నారు. ప్రజల ఆరోగ్య పరిరక్షణ కోసం ప్రభుత్వం నుండి శాశ్వత భవనం ఏర్పాటు కోసం పట్టణంలో ఎక్కడైనా స్థలం కేటాయించి భవనం నిర్మించాలని కోరారు. ఈ విషయంపై స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం భవనం ఏర్పాటు కోసం సానుకూలంగా స్పందించారు. వినతి పత్రం అందజేసిన వారిలో పత్రీజీ యోగా ధ్యానమండలి ప్రతినిధులు ఉన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన మాజీ జడ్పీ వైస్ చైర్మన్

నవతెలంగాణ-పెద్దవూర

పెద్దవూర మండలం కోమటికుంట తండ గ్రామపంచాయతీలోని బాసోనిబావితండ గ్రామానికి చెందిన కీర్తిశేషులు రమావత్ చంద్య నాయక్-లక్ష్మి దంపతు ల ద్వితీయ కుమారుడు రామావత్ సురేష్ నాయక్- మల్లీశ్వరి ల వివాహ మహోత్సవ కార్యక్రమానికి మాజీ జడ్పీ వైస్ చైర్మన్ కర్నాటి లింగారెడ్డి,నాగార్జునసాగర్ నియోజకవర్గ బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మలపల్లి చంద్రశేఖర్ రెడ్డి తో కలిసి సోమవారం నూతన వధూవరులను ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రమావత్ శంకర్ నాయక్, మాజీ సర్పంచ్ రమావత్ బిచ్చు నాయక్, మాజీ పిఎసిఎస్ డైరెక్టర్ స్వామి నాయక్, నాగార్జునసాగర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ యూత్ అధ్యక్షుడు పగడాల నాగరాజు, కాంగ్రెస్ పార్టీ నాయకులు హర్జ నాయక్ ముని నాయక్ ఉంగరాల శ్రీను రాంబాబు తులసిరాం తదితరులు పాల్గొన్నారు.

చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే మందుల సామేల్

నవతెలంగాణ-నూతనకల్

మండల పరిధిలోని ఎర్రపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకులు లింగాల వెంకన్న పద్మ ల కూతురు అక్షయ నూతన పట్టు వస్త్రాలంకరణ మహోత్సవానికి తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ సోమవారం హాజరై చిన్నారిని ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్,గ్రంథాలయ సంస్థ చైర్మన్ నిమ్మల శ్రీనివాస్ గౌడ్, నాయకులు గుర్రం



సత్యనారాయణ, లింగాల రామచంద్రయ్య, జలగం యోగానందం,నారగాని యాకస్వామి,పసుల వెంకన్న, లింగాల రాములు,చిర్ర శ్రీనాథ్, పసుల అశోక్ యాదవ్,పసుల రవి యాదవ్,అంజి, మల్లేష్,మూరగుండ్ల జనార్దన్, అనంతుల వెంకన్న,నాగలింగం, బత్రి,భద్రాచలం,నగేష్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

కళ్యాణ మహోత్సవ పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

కేతపల్లి మండలం భీమవరం గ్రామంలో జరిగే శ్రీ లక్ష్మీ తిరుపతాంబ గోపయ్య స్వామి కళ్యాణ మహోత్సవ పోస్టర్ ను స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం సోమవారం తన నివాసం లో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ఓటరు జాబితాకు సంబంధించిన అన్ని రకాల పారాలను పరిశీలించి పరిష్కరించాలి

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్ రాజ్

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఓటరు జాబితా పై వచ్చిన, పెండింగ్ లో ఉన్న అన్ని రకాల పారాలను పరిశీలించి పరిష్కరించాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి వికాస్‌రాజ్ అన్నారు. రానున్న పార్లమెంటు ఎన్నికల నేపథ్యంలో సోమవారం ఆయన హైదరాబాద్ నుండి అన్ని జిల్లాల కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతివారం తప్పనిసరిగా రాజకీయ పార్టీ ప్రతినిధులతో సమావేశాన్ని నిర్వహించాలని, థర్డ్ జెండర్, మహిళలు, 18 –19 సంవత్సరాలు వయసు వారి ని ఓటరు నమోదు ప్రక్రియ పారదర్శకంగా నిర్వహించాలని అన్నారు. ఈ సందర్భంగా రెండు కిలోమీటర్లకు మించి పోలింగ్ కేంద్రాలు ఉన్నచోట ఆక్సిలరీ పోలింగ్ కేంద్రాల ప్రతిపాదన, పోస్టల్ బ్యాలెట్ ముద్రణ, ఓటరు జాబితాలో చనిపోయిన ఓటర్లు, డబుల్ ఓటర్లను తొలగించడం, ప్రతిరోజు ఓటరు జాబితా పై నివేదిక సమర్పించడం, తదితర అంశాలపై సూచనలు ఇచ్చారు.అడిషనల్ సీఈవో సర్ఫరాజ్ అహ్మద్ మాట్లాడుతూ ఎమ్మెల్సీ ఎన్నికలకు సంబంధించి ఓటరు



నమోదుపై అప్లోడ్ చేసిన డాక్యుమెంట్ లు సరిగా లేనట్లయితే దరఖాస్తులు తిరస్కరించబడతాయని, ఓటరు నమోదు విషయంలో నిబంధనలను తు చ తప్పకుండా పాటించాలని అన్నారు. ఎం ఎల్ సి ఓటరు నమోదు ప్రక్రియను జాగ్రత్తగా పారదర్శకంగా నిర్వహించాలని,ఎక్కడైనా డబుల్ అప్లికేషన్లు ఉన్నట్లైతే ముందుగా వచ్చిన దరఖాస్తులు పరిశీలించి తప్పు ఉన్న దానిని తొలగించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో జిల్లా కలెక్టర్ హరిచందన దాసరి, ఆర్డీవోలు రవి, దామోదర్, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.

చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు

నవతెలంగాణ-మర్రిగూడ

మండల కేంద్రంలో చత్రపతి శివాజీ మహారాజ్ యువసేన ఆధ్వర్యంలో చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా యూత్ సభ్యులు ఆయన విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి మాట్లాడుతూ హిందూ ధర్మ రక్షణ కోసం చత్రపతి శివాజీ మహారాజ్ ఎనలేని సేవలు చేశారని అన్నారు.చత్రపతి శివాజీ మహారాజు లేకపోతే ఈనాడు హిందువులు బానిసలుగా బతికేవారని గ్రామపంచాయతీ వ్యవస్థను ఏర్పాటు చేసి పన్నుల విధానాన్ని ప్రజలకు నేర్పి ప్రజలకు జీవన విధానాన్ని అలవాటు చేసిన మహోన్నత వ్యక్తి శివాజీ అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిలువేరు రఘు, పగడాల రఘు,అభి సందేశ్, రోహిత్, నగేష్, విజయ్,మారి రోహిత్,చందన్, స్వామి, శేఖర్, దశరథ,అంజి, వంశీ, నీలం శంకర్, శివరాజ్, తదితరులు పాల్గొన్నారు.

చిట్యాలటౌన్ చత్రపతి శివాజీ మహారాజ్ జయంతి సందర్బంగా చిట్యాల మండలంలోని ఆరెగూడెం గ్రామంలో సోమవారం శివాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో జయంతి ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు చత్రపతి శివాజీ విగ్రహానికి రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు దైద రవీందర్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ నాయకుడు నాగంపల్లి కిషోర్, శివాజీ యూత్ అధ్యక్షులు లింగస్వామి, శ్యాంసుందర్ ,పిషాటి మాధవరెడ్డి, శంకర్, శ్రీను ,నరసింహ, రాములు ,జానయ్య, ప్రవీణ్ ,దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

మిర్యాలగూడ పోరుపానికి,ఆత్మభిమానానికి ప్రతీక శివాజీ మహారాజ్ అని బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర కార్యదర్శి జాజుల లింగంగౌడ్ అన్నారు. 394వ జయంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా లింగంగౌడ్ మాట్లాడుతూ భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పి, మొగల్ సామ్రాజ్యాన్ని ఎదిరించిన మహాయోధుడని కొనియాడారు. స్త్రీలను గౌరవించి, హిందూ ధర్మానికి వన్నెతెచ్చిన వీరుడని ప్రశంసించారు.ఆయన సామ్రాజ్యంలో కరువు కాటకాలు సంభవించినప్పుడు పన్నులను రద్దు చేసిన గొప్ప మానవతావాది.శివాజీ మహారాజ్ ధైర్యసాహసాలను, ఆశయాలను పిల్లలకు తల్లిదండ్రులు బోధించాలని సూచించారు. యువకులు చెడు వ్యసనాలకు బానిసలుగా మారకుండా ధర్మ రక్షణ కొరకు పాటు పడాలని కోరారు.ఈ కార్యక్రమంలో బంటు వెంకటేశ్వర్లు, గిరి, మున్నా, లోకేష్, రవి, లక్ష్మీనారాయణ, శ్రీకాంత్, కార్తీక్, వంశీ, వెంకటేష్, శివ, కోటి శ్రీరామ్, లోకేష్, సాయిరాం తదితరులు పాల్గొన్నారు.

బైకు ఢీకొని యువకుడు మృతి

నవతెలంగాణ-నాంపల్లి

ఎదురెదురుగా వస్తున్న రెండు బైకులు ఢీకొని యువకుడు మృతి చెందిన ఘటన నాంపల్లి మండలంలో చోటుచేసుకుంది. స్థానికులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం మండలంలోని పెద్దాపురం గ్రామానికి చెందిన కోరె.మహేష్(25) ఆదివారం సాయంత్రం ఏడు గంటల సమయంలో నాంపల్లి వైపు వెళ్తుండగా పెద్దాపురం గ్రామ శివారులోని రైస్ మిల్ సమీపంలోకి చేరుకోగానే నాంపల్లి వైపు నుండి పెద్దాపురం వైపు వస్తున్న మండలంలోని పసునూరు గ్రామానికి చెందిన చింతకాయల శంకర్ అనే వ్యక్తి ర్యాష్ గా, నిర్లక్ష్యంగా బైక్ డ్రైవ్ చేసుకుంటూ వచ్చి మహేష్ బైక్ ను బలంగా ఢీకొట్టడంతో పడిపోయిన మహేష్ చెవులు, ముక్కుల నుండి రక్తం వస్తూ అపస్మారక స్థితిలోకి వెళ్లడం జరిగింది. స్థానికుల ద్వారా విషయం తెలుసుకున్న మహేష్ కుటుంబ సభ్యులు వెంటనే నల్లగొండ జిల్లా కేంద్రంలోని ఐకాన్ ఆసుపత్రికి తీసుకు వెళ్లడంతో అక్కడ వైద్యులు హైదరాబాద్ తీసుకువెళ్లాలని సూచించడంతో అటునుండి హైదరాబాదులోని సికింద్రాబాద్ కిమ్స్ ఆసుపత్రికి తీసుకెళ్లగా రాత్రి రెండు గంటల సమయంలో మహేష్ మృతి చెందడం జరిగింది. మహేష్ తల్లి కోరె యాదమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని మృతదేహానికి పోస్టుమార్టం నిర్వహించి కుటుంబ సభ్యులకు అప్పగించామని, కేసు దర్యాప్తు చేస్తున్నామని నాంపల్లి సబ్ ఇన్స్పెక్టర్ బి.లచ్చిరెడ్డి తెలిపారు.

బ్రహోత్సవాలకు మంత్రుని ఆహ్వానించిన ఈవో కొండారెడ్డి

నవతెలంగాణ-హుజూర్‌నగర్

ఈనెల 20 నుండి 28వ తేదీ వరకు పట్టణ పరిధిలోని గుట్టు వద్ద ఉన్న సీతారామచంద్రస్వామి దేవస్థానంలో జరిగే బ్రహ్మోత్సవాలకు రావలసిందిగా ఈవో కొండారెడ్డి భారీ నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి ఆహ్వాన పత్రిక ఇచ్చి ఆహ్వానించారు అధ్యయన ఉత్సవాల్లో పాల్గొని విజయవంతం చేయాలన్నారు ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ప్రస్తుతం గుట్ట కింది నుండి పై వరకు రోడ్డు మంజూరు చేయిస్తానని హామీ ఇచ్చారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ కార్యదర్శి తన్నీరు మల్లికార్జున్ పాల్గొన్నారు

పరీక్షల విధులలో సీనియార్టీ ప్రకారం ప్రాధాన్యత కల్పించాలి

నవతెలంగాణ-నల్గొండ కలెక్టరేట్

ఇంటర్మీడియట్ 2024 పబ్లిక్ పరీక్షల అన్ని విధులలో నూతన అధ్యాపకులకు సీనియారిటీ ప్రకారం ప్రాధాన్యత కల్పించాలని కోరుతూ తెలంగాణ గజిటెడ్ లెక్చరర్స్ అసోసియేషన్ 475 ఆధ్వర్యంలో సోమవారం డిఐఈఓ దస్రు నాయక్ కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు ఆ సంఘ నాయకులు మాట్లాడుతూ గత 23 సంవత్సరాలుగా ప్రభుత్వ జూనియర్ కళాశాలల్లో కాంట్రాక్ట్ లెక్చరర్లుగా పనిచేస్తున్న తమను 3 మే 2023 న జి.ఓ. నెం. 16 ప్రకారంసుమారు 3000 మందిని ఇంటర్ విద్యలో కాంట్రాక్ట్ లెక్చరర్ల నుంచి రెగ్యులర్ లెక్చరర్‌లుగా క్రమ బద్ధీకరణ చేసినట్లు తెలిపారు. గతం లో కాంట్రాక్ట్ లెక్చరర్లుగా ఉన్నప్పుడే అసిస్టెంట్ ఎగ్జామినర్లుగా, ఛీఫ్ ఎగ్జామ్ నర్ గా, ప్రాక్టికల్స్, జనరల్ ఎగ్జామ్స్ ల లో, పరీక్షా పేపర్ల మూల్యాంకములో డిపార్ట్మెంట్ ఆఫీసర్లుగా, స్కాడ్ గా పలు విధులను సమర్థవంతంగా నిర్వహించి ఇంటర్ పరీక్షా, మూల్యాంకము సకాలంలో జరిగే విధంగా కృషి చేసినట్లు తెలిపారు.ఇంటర్ పరీక్షల అన్ని విధుల నిర్వహణలో పాత కాంట్రాక్ట్ లెక్చరర్ల సర్వీసును కలిపి సీనియారిటీని పరిశీలించి జిల్లాలో విధులు కేటాయించాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆ సంఘం జిల్లా సెక్రెటరీ హరికృష్ణ, జిల్లా ప్రధాన కార్యదర్శి లింగమూర్తి, జిల్లా ఉపాధ్యక్షుడు వెంకన్న, రాష్ట్ర ఉపాధ్యక్షుడు పూర్ణచందర్, జిల్లా కమిటీ సభ్యుడు భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

దేవాలయ పునర్నిర్మాణ భూమి పూజ

నవతెలంగాణ-నకిరేకల్

మండలంలోని చందంపల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న ఆంజనేయ స్వామి దేవాలయ పునర్ నిర్మాణ భూమి పూజ కార్యక్రమం సోమవారం అంగరంగ వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ నూకల రఘునందన్ రెడ్డి నాయకులు మాదగోని సైదులు, మాధగోని శ్రీనివాస్ శనిగారపు లింగయ్య, గ్రామస్తులు, భక్తులు పాల్గొన్నారు.



విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండలంలోని పంతంగి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల (1987-88) 10వ తరగతి పూర్వ విద్యార్థులు సోమవారం ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం పూర్వ ఉపాధ్యాయులు ఆగయ్య సార్ అంజయ్య సార్లకు ఘనంగా సన్మానించారు. పూర్వ విద్యార్థులు గత 36 సంవత్సరాల పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకుంటూ ఆనందంగా గడిపారు. ఈ కార్యక్రమంలో దాదాపు 60 మంది పూర్వ విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



స్వపరిపాలన దినోత్సవం

నవతెలంగాణ-సంస్థాన్ నారాయణపురం

మండలంలోని కంకణాలగూడెం ఎస్సీ కాలనీలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు స్వపరిపాలన దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్‌గా ఎస్.లాస్య, డిఈఓ గా దీక్ష, ఎంపీడీవో గా రేష్మి, ఎంఈఓగా నితిన్, ఎంపీపీగా పవన్, చైర్మెన్‌గా అరవింద్, ప్రధానోపాధ్యాయులుగా గౌతమ్ రాజ్, ఉపాధ్యాయిని ఉపాధ్యాయులుగా పలువురు విద్యార్థులు తమ తమ బాధ్యతలు నెరవేర్చారు. ప్రతిభా కనబరిచిన విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు బాలగోని యాదయ్య బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు విజయ్ కుమార్, అంగన్వాడీ టీచర్ లోకేశ్వరి పాల్గొన్నారు.

పాత గుట్ట బ్రహ్మోత్సవాలు ప్రారంభం

నవతెలంగాణ-యాదగిరిగుట్ట

యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి అనుబంధ దేవాలయం పాత గుట్ట లక్ష్మీనరసింహస్వామి వార్షిక బ్రహ్మోత్సవాలు సోమవారం స్వస్తివచనంతో ప్రారంభమయ్యాయి. ముందుగా ఆలయంలో విశ్వక్సేన ఆరాధన రక్షాబంధనం కార్యక్రమాలు చేపట్టారు. ఉత్సవాలలో భాగంగా సాయంత్రం అంకురారోపణము మృత్సంగ్రహణం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అనువంశిక ధర్మకర్త బి నరసింహమూర్తి ,ఈవో ఎం రామకృష్ణారావు ,ఉప కార్య నిర్వహణ అధికారి భాస్కర్, ఏఈఓలు గజ్వేల్ రమేష్ బాబు సిబ్బంది పాల్గొన్నారు.

ఆంజనేయ స్వామి పునఃప్రతిష్ట



నవతెలంగాణ-ఆలేరుటౌన్

పట్టణంలోని శివాలయంలో గత మూడు రోజులుగా అంగరంగ వైభవంగా నిర్వహిస్తున్న శ్రీ రామలింగేశ్వర, ఆంజనేయ స్వామి పునర్ ప్రతిష్ఠమహోత్సవం పునర్నిర్మాణ దాతలు ఎర్రం వీరనాగయ్య మనవళ్లు(ఎన్నారైలు) సురేష్ కుమార్ సంధ్యారాణి, దిరాజ్ కుమార్ మాధురిక ఆధ్వర్యంలో వేద పండితులు ఘనంగా భక్తుల సమక్షంలో నిర్వహించారు. వేద పండితులు, బ్రహ్మశ్రీ సన్నిధానం రాఘవేంద్ర శర్మ ఆలయ అర్చకులు వేదాటి సత్యనారాయణ శర్మ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యనిర్వాహకులు నరసింహారావు సమక్షంలో భక్తులకు ఏర్పాట్లు చేశారు. రాష్ట్ర ప్రభుత్వ విప్పు ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక పూజలు పాల్గొన్నారు. ఆహ్వానితులకు శాలువాలతో మేమెంటోతో ఘనంగా సన్మానించారు.

రాజీవ్ స్మారక ట్రస్టు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం

నవతెలంగాణ-చౌటుప్పల్ రూరల్

మండల పరిధిలోని స్వాములవారి లింగోటం గ్రామానికి చెందిన జల్ల సూర్యనారాయణ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఉండగా సోమవారం రాజీవ్ స్మారక ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.15వేలు ఆర్థిక సాయాన్ని ట్రస్ట్ కార్యదర్శి ఎంఏ ఖయ్యూం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ఏ ఆపదలో ఉన్నా ట్రస్ట్ ఆధ్వర్యంలో ఆదుకుంటామని ఎంఏ ఖయ్యూం అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పరిషత్ వైస్ చైర్మన్ ఉప్పు భద్రయ్య పీఏసీఎస్ వైస్ చైర్మన్ చెన్నగోని అంజయ్య గౌడ్ మాజీ ఉపసర్పంచ్ గంగాపురం గంగాధర్ గౌడ్ గ్రామ శాఖ అధ్యక్షులు చేవెళ్లి శివకృష్ణ దేవాలయ కమిటీ చైర్మన్ కుర్నాల వెంకటేష్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యదర్శి ఎర్ర విక్రమ్ గౌడ్ యూత్ అధ్యక్షులు ఢిల్లీ నాగరాజు రెడ్డి సీనియర్ నాయకులు కందగట్ల చరణ్, తుడిమిల్ల సత్యనారాయణ, దేవరకొండ శ్రీకాంత్, చొప్పరి జనార్దన్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా శివాజీ మహరాజ్ జయంతి

- **విగ్రహావిష్కరణలో పాల్గొన్న ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య**

నవతెలంగాణ-రాజాపేట



మండల పరిధిలోని పాముకుంట గ్రామంలో సోమవారం శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా శివాజీ మహారాజ్ విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్యలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య మాట్లాడుతూ పౌరుషానికి ఆత్మాభిమానానికి ప్రతీక శివాజీ మహారాజ్ అన్నారు.భారత మాత ముద్దుబిడ్డ శివాజీ మహారాజ్ జయంతి సందర్భంగా ఆయన విగ్రహాన్ని ఆవిష్కరించడం చాలా సంతోషంగా ఉంది అన్నారు.ఈ కార్యక్రమంలో హిందుబంధువులు,ప్రజాప్రతినిధులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

చౌటుప్పల్:

పట్టణకేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో శివాజీ మహారాజ్ జయంతి వేడుకలను సోమవారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి చేయూత ఫౌండేషన్ చైర్మన్ ఆలె చిరంజీవి, ఏపీఎఫ్ చైర్మన్ దుబ్బాక ఆకాశ్‌రెడ్డిలు హాజరై శివాజీ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. విద్యార్థులకు పుస్తకాలు పంపిణీచేశారు. అనంతరం వారు మాట్లాడుతూ విద్యార్థులు శివాజీ మహారాజ్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో శివాజీ సేన అధ్యక్షులు అక్కెనపల్లి శివ, ఉదయ్, యువరాజ్, భాను, మహేశ్, సంతోష్, సాయి పాల్గొన్నారు.

ఆలేరుటౌన్:

ఆలేరు పట్టణంలో సోమవారం ఛత్రపతి శివాజీ జయంతి వేడుకలు నిర్వాహకులు ఏ సందీప్, పి సంపత్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నిర్వహించారు. పట్టణంలోని వివేకానంద విగ్రహం నుండి ఆలేరు కనకదుర్గ ఆలయం వరకు శోభయాత్ర కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆనంద, భాస్కర్, వినయ్, అనిల్, అరవింద్, వినీత్ తదితరులు పాల్గొన్నారు.

సంకల్ప యాత్ర.. రాజకీయ యాత్ర కాదు

నవతెలంగాణ-భువనగిరి



బీజేపీ విజయ సంకల్ప యాత్ర రాజకీయ యాత్ర కాదని దేశ భవిష్యత్తు, రాష్ట్ర భవిష్యత్ యాత్ర అని భువనగిరి మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ అన్నారు. సోమవారం బీజేపీ జిల్లా కార్యాలయంలో విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సారి తెలంగాణలో 10 సీట్లు కైవసం చేసుకోవాలని బీజేపీ అధిష్టానం ముందుకు సాగుతుందన్నారు. రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం నడవాలంటే మోడీ అండదండలు ఉంటేనే సాధ్యమన్నారు. ఆయుష్ ఏర్పాటు చేయడానికి తమ సహాయ సహకారాలు అందిస్తామన్నారు. యాదాద్రిలో ఏర్పాటుచేసే మెడికల్ కాలేజ్‌కు యాదాద్రి పేరు పెట్టాలని కోరారు. రాబోయే ఎన్నికల్లో 400 ఎంపీ సీట్లు గెలవబోతున్నామని ధీమా వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో భారతీయ జనతా పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, యాత్ర ప్రముఖు గుండెగోని భరత్ గౌడ్, నర్ల నర్సింగ్ రావు, పడమటి జగన్ మోహన్ రెడ్డి, చందా మహేందర్ గుప్తా, చిక్క కృష్ణ, బందారపు లింగస్వామి, రత్నాపురం శ్రీశైలం, రత్నాపురం బలరాం, సులోచన, పాదరాజు ఉమా శంకర్ రావు, నల్ల మాస శేఖర్, సురగంటి జంగారెడ్డి, జనపల్లి శ్యాంసుందర్ రెడ్డి, సుర్వి లావణ్య, పట్నం కపిల్, మేడి కోటేష్, పట్నం శ్రీనివాస్ పాల్గొన్నారు.



విజయ సంకల్ప యాత్ర పోస్టర్ ఆవిష్కరణ

నవతెలంగాణ-నకిరేకల్

ఈనెల 20 తేదీ నుండి నకిరేకల్ నియోజకవర్గ కేంద్రంలో బిజెపి ఆధ్వర్యంలో నిర్వహించే విజయసంకల్పయాత్ర పోస్టర్ ను సోమవారం నకిరేకల్ పట్టణంలో ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ అసెంబ్లీ కన్వీనర్ మైల నరసింహ మాట్లాడుతూ మరోసారి మోడీ సర్కార్ నినాదంతో బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం ప్రవేశపెట్టిన అభివృద్ధి పథకాలు, చేసిన అభివృద్ధిని ప్రచారం చేస్తూ అసాధ్యాలను సుసాధ్యం చేసేటువంటి సంస్కరణను ప్రజలకు వివరిస్తూ చేపట్టే అటువంటి విజయ సంకల్ప సభను విజయవంతం చేయాలని కోరారు. ఈనెల 22వ తేదీన సంకల్పయాత్ర నియోజకవర్గ కేంద్రానికి చేరుకొని భారీ ర్యాలీ నిర్వహించనున్నదని తెలిపారు. ఈ కార్యక్రమానికి గోషామహల్ ఎమ్మెల్యే రాజాసింగ్ ముఖ్య అతిథిగా హాజరవుతారని తెలిపారు.ఈ కార్యక్రమంలో నకిరేకల్ పట్టణ అధ్యక్షులు పల్సాజీను, నాయకులు జిల్లా డాకయ్య, తాటికొండ రామ్మూర్తి, మైల శ్రీనివాస్, కారింగు నాగరాజు, గుర్రం నాగచంద్రు, బ్రహ్మదేవర రవిశంకర్, నడికుడి నవీన్, నారగోడు వెంకటేశ్వర్లు, యన్నం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి సాయం

నవతెలంగాణ-రాజపేట



మండల పరిధిలోని పారుపల్లి గ్రామానికి చెందిన అంబాల లక్ష్మీ నరసమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబానికి ఆలేరు మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ రాపోలు లక్ష్మారెడ్డి సోమవారం 50 కిలోల బియ్యం అందజేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ గ్రామశాఖ అధ్యక్షుడు మోటె బాల మల్లేశం, జూకంటి వీరయ్య, గడ్డం ఇస్తారి, చిన్న వీరయ్య, మధు తదితరులు పాల్గొన్నారు.

నేడు టీయూడబ్ల్యూజే ఐజేయూ జిల్లా సర్వసభ్య సమావేశాలు

జయప్రదం చేయాలంటూ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాస్ పిలుపు

నవతెలంగాణ-తుంగతుర్తి

నేడు తుంగతుర్తి మండల కేంద్రంలో సిరి ఫంక్షన్ హాల్లో నిర్వహించే టీయూడబ్ల్యూజే-ఐజేయు జిల్లా సర్వసభ్య సమావేశాలను జయప్రదం చేసేందుకు జిల్లా వ్యాప్తంగా ఉన్న జర్నలిస్టులు తరలిరావాలని ఆ యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చలసాని శ్రీనివాసరావు, జిల్లా కార్యదర్శి బంటు కృష్ణ కోరారు. సోమవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర మంత్రివర్యులు ఉత్తంకుమార్ రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి హాజరవుతున్నారని తెలిపారు. రాష్ట్ర అధ్యక్షులు విరాహత్ అలీ జాతీయ నాయకులు కొంజేటి సత్యనారాయణ తో పాటు స్థానిక శాసనసభ్యులు మందుల సామేలు,మాజీ మంత్రులు రామిరెడ్డి దామోదర్ రెడ్డి,జగదీశ్వర్ రెడ్డి, జిల్లా పరిషత్ చైర్పర్సన్ దీపిక యుగంధర్ రావు, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చెవిటి వెంకన్న యాదవ్ హాజరవుతున్నారని తెలిపారు. ఈ సమావేశంలో జిల్లా ప్రెస్ క్లబ్ ప్రధాన కార్యదర్శి శంకరమంచి రవీందర్ శర్మ,మండల శాఖ జర్నలిస్టులు వర్దెల్లి వీరమల్లు,పూసపెల్లి యాదగిరి,కోడాటి విక్రమ్, లింగమూర్తి, భూపతి సైదులు, ఎండి నజీర్ తదితరులు పాల్గొన్నారు.